## 13 సీట్ల కోసం శివసేనలు ఢీ!

ముంబై: మహారాష్ట్రలో ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన ఎన్నికల్లో ఒకదానితో మరొటి తలపడుతున్నాయి. షిండే శివసేన 15 లోక్ సభ స్థానాలకు పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ థాక్రే శివసేన 13 సీట్లకు పోటీపడుతున్నది. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్ సభ సీట్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ రెండు శివసేన గ్రూపుల మధ్యే పోటాపోటీ ఉన్నట్లు సమాచారం.

RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 96 మంగళవారం, మే 14, 2024 పేజీలు : 4

## పాతబస్తీలో ఓటర్ల ఐడిలు తనిఖీ చేసిన మాధవీ లత

హైదరాబాద్: హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ మీద పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి మాధవీ లత ఓటర్లను తనిఖీ చేయడం వివాదాస్పదంగా మారింది. ఆమె కొన్ని పోలింగ్ స్టేషన్లలో 'బురఖా' ధరించిన మహిళా ఓటర్ల ఐడెంటీలను తనిఖీ చేశారు. ఇది వివాదాస్పదంగా మారింది. దానికామె స్పష్టీకరిస్తూ " నేను పోటీలో ఉన్న అభ్యర్థినిని. చట్టం ప్రకారం నాకు ఐడి కార్డులతో ఓటర్లను చెక్ చేసే అధికారం ఉంది. పైగా నేను పురుషుడిని కాదు. నేను వారి ఐడి, ముఖాలను మాత్రమే పరిశీలించాను. ఎవరైనా దీనిని సమస్య చేయాలనుకుంటున్నారంటే... వారు నాకు భయపడుతున్నారనే అర్థం. ఆమె ఫేస్ ఐడెంటిఫికేషన్ విషయంలో పోలింగ్ అధికారులను కూడా హెచ్చరించారు.



## తెలంగాణలో....

# 61 శాతం పోలింగ్

తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. కాగా,, రాష్ట్రంలోని మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్ల కోసం 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 బ్యాలెట్ యూనిట్లు, 50,135 వీవీప్యాట్‌లు, 44,906 కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేసారు.. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 50 మంది మహిళలు సహా మొత్తం 625మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ నాలుగు గంటలకే ముగిసిది. మిగిలిన 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక పోలింగ్ కొనసాగుతున్నది.



## వారణాసిలో మోడీ భారీ...



# రోడ్‌షో

**వారణాసి:** ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం సాయంత్రం నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో ప్రారంభించడానికి ముందు లంక ప్రాంతంలోని మాలవ్య చౌరస్తా వద్ద ఉన్న విద్యావేత్త, సంఘ సంస్కర్త మదన్ మోహన్ మాలవ్య విగ్రహానికి ప్రధాని మోడీ పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్న ప్రధాని మోడీ వెంట ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రోడ్‌షోలో పాల్గొన్నారు. 7వ దశ లోక్‌సభ ఎన్నికలలో జూన్ 1న వారణాసి స్థానానికి పోలింగ్ జరగనున్నది. ప్రధాని మోడీ వరుసగా మూడవ పర్యాయం ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. మాత్రాశక్తికి ప్రతిరూపంగా కాషాయ రంగు వస్త్రాలు ధరించి మహిళలు పెద్ద సంఖ్యలో మోడీ ప్రయాణిస్తున్న వాహనం ముందు నడిచారు. మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, మహేశ్వరి, మార్వారీ, తమిళ, పంజాబీ తదితర భాషలకు చెందిన ప్రజలు 11 జోన్లలోని 100 పాయింట్ల వద్ద ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికారు. శంఖనాదాలు, డోలు, డమరుక వాయిద్యాల హోరుతో రోడ్‌షో మార్మోగిపోయింది. రోడ్‌షో మార్గం పొడవునా కాశీ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తుల కటౌట్లను అమర్చారు. సంత్ రవిదాస్ గేట్, అస్సీ, శివాల, సోనార్‌పురా, జంగంబాడి, గోదౌలియా మీదుగా రోడ్‌షో కాశీ విశ్వనాథుని ఆలయం వరకు సాగింది. అనంతరం గంగానదిలో పుణ్య స్నానమాచరించిన మోడీ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బిఎల్‌డబ్ల్యు అతిథిగృహంలో ప్రధాని మోడీ రాత్రి బసచేశారు. కాశీ విశ్వనాథుని మందిరం నుంచి బయల్దేరిన ప్రధాని మోడీ కాన్వాయ్ మైదాగిన్ చౌరహా, కబీర్‌చౌర, లాహురబీర్ తేలియాబాగ్ తిరాహా, చౌకాఘాట్ చౌరాహా, లక్డీ మండి, కంటోన్మెంట్ ఓవర్‌బ్రిడ్జి, లహర్తరా, మండువాదీ చౌరహా, కాకర్‌మట్ట ఓవర్‌బ్రిడ్జి ప్రాంతాల మీదుగా బిఎల్‌డబ్ల్యు అతిథిగృహం చేరుకుంది.

## సిసిటివి కెమెరాలతో జైలులో నాపై...

# మోడీ నిఘా : అరింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన పక్షంలో జూన్ 5న తాను తీహార్ జైలు నుంచి తిరిగి వస్తానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయి ఎన్నికల ప్రచారం కోసం మూడు వారాల మధ్యంతర బెయిల్‌పై విడుదలైన కేజ్రావాల్ జూన్ 2న తిరిగి తీహార్ జైలుకు వెళ్లవలసి ఉంటుంది. ఏడు దశల లోక్‌సభ ఎన్నికల చివరి దశ జూన్ 1న జరగనున్నది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఆప్ కౌన్సిలర్లనుద్దేశించి కేజ్రీవాల్ సోమవారం ప్రసంగిస్తూ తీహార్ జైలులో జుడిషియల్ కస్టడీలో ఉన్న తనను నైతికంగా దెబ్బతీయడానికి, అవమానించడానికి ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తీహార్ జైలులోని తన సెల్‌లో రెండు సిసిటివి కెమెరాలు ఉన్నాయని, వాటి ద్వారా తన కదలికలను 13 మంది అధికారులు పర్యవేక్షించారని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీకి కూడా సిసిటివి ఫీడ్ వెళ్లేదని, ఆయన కూడా తనను గమనించేవారని కేజ్రీవాల్ ఆరోపించారు.



ప్రధాని మోడీ తనపైన ఎందుకు అంత కక్ష పెట్టుకున్నారో తనకు తెలియదని ఆయన చెప్పారు. ఆప్ నాయకులంటే ప్రజలకు గౌరవంతోపాటు అభిమానం ఉందని, మనం చేసే పనులను చూసి బిజెపి నాయకులు భయపడుతున్నారని ఆయన అన్నారు. జూన్ 2న తాను తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, జూన్ 4న జైలులో నుంచే ఎన్నికల ఫలితాలను గమనిస్తుంటానని ఆయన చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే జూన్ 5న తాను జైలు నుంచి బయటకు వస్తానని కేజ్రీవాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా..ఆదివారం పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమైన కేజ్రీవాల్ తన అరెస్టు తర్వాత బిజెపి ఎన్నికల ప్రయత్నాలు చేసినప్పటికీ చీలిపోనందుకు వారిని అభినందించారు. తన అరెస్టు తర్వాత చీలిపోకుండా మరింత సంఘటితమైనందుకు ఆప్ ఎమ్మెల్యేలను ఆయన అభినందించారు.

## వైసీపీకి ఇక సెలవు : చంద్రబాబు



అమరావతి: వైసీపీ అరాచక, అవినీతి పాలనకు గుడ్ బై చెప్పేందుకు ప్రజలు ఎంతగా ఎదురు చూస్తున్నారో.. తెల్లవారు జామునుండే ఓట్లు-వేసేందుకు క్యూలైన్లలో ఎదురుచూస్తున్న ప్రజలే నిదర్శనమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజల్లో వచ్చిన తిరుగుబాటుతో ఓటమి కళ్లకు కనిపిస్తుండడంతో, వైసీపీ నేతలు ఎక్కడికక్కడ దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రస్టేషన్‌తో వీరంగం సృష్టిస్తూ, అడ్డదారులు తొక్కుతూ, అక్రమాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారారని ఫైర్ అయ్యారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కూటమి అభ్యర్థులతో పాటు మీడియాపై, పోలీసులపై కూడా దాడులకు పాల్పడుతున్నారనీ చంద్రబాబు ఆరోపించారు. మహిళా ఓటర్లు, మహిళా నేతలపై దాడులకు తెగబడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దేశ చరిత్రలో ఎన్నడూ మహిళలపై, పిల్లలపై దాడులు జరిగిన ఘటనలే లేవని, కళ్ల ముందు ఘోర పరాజయం కనిపిస్తుండడంతో వైసీపీ నేతలు దాడులకు తెగబడుతున్నారన్నారు. మాచర్లలో టీడీపీ నేత జూలకంటి బ్రహ్మారెడ్డితోపాటు వందల సంఖ్యలో కార్యకర్తలను రక్తం వచ్చేలా దాడి చేశారని, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలుపై వైసీపీ మూకలు దాడి చేసి, కార్లను ధ్వంసం చేశారని చెప్పారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు టీడీపీ నేతలపై, ఓటర్లపై కూడా దాడులకు పాల్పడడం హేయమన్నారు. గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్యను అభివృద్ధి గురించి ప్రశ్నించినందుకు మహిళలపైకి కారుతో దూసుకెళ్లడం వైసీపీ నేతల దురహంకారానికి నిదర్శనం అని చంద్రబాబు మండిపడ్డారు. చీరాలలో టీడీపీ అభ్యర్థి కొండయ్యపై, శ్రీకాకుళం అభ్యర్థి గొండు శంకర్‌పై పోలింగ్ బూత్ వద్దే దాడికి పాల్పడడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇండియా కూటమి...

# అధికారంలోకి వస్తుంది

## : సీఎం రేవంత్

హైదరాబాద్: ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 33.5 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయన్నారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయి. ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలన్నారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోంది.. 400 సీట్లు ఎట్లా సాధ్యం? అని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా, 10ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ.. మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదన్నారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని ప్రశ్నించారు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారన్నారు. ఇండియా కూటమి పేరుతో మేం ప్రజలను ఓట్లు అడుగుతోంటే... మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమన్నారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందన్నారు. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15సెకన్ల కామెంట్స్ పై చర్యలు లేవన్నారు. బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదన్నారు.



## స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతాయి: అమిత్ షా

ముంబై: స్టాక్ మార్కెట్ల పతనంపై అమిత్ షా స్పందించారు. "నిజానికి స్టాక్ మార్కెట్లు పడిపోవడానికి ఎన్నికలకు ముడిపెట్టవద్దు. ఇంతకు ముందు 16 సార్లు మార్కెట్లు భారీగా కరెక్షన్లకు గురయ్యాయి. ఇప్పుడు బిజెపికి సీట్లు తగ్గుతాయన్న వదంతులు ఎన్ని వ్యాప్తి చెందినా సరే. నేను సూచిస్తున్నది ఏమిటంటే.. జూన్ 4వ తేదీలోగా స్టాక్ మార్కెట్లో షేర్లు కొని పెట్టుకోండి. స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతాయి.." అని పేర్కొన్నారు. జాతీయ మీడియా సంస్థ ఎన్డీ టివికి సోమవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కీలక అంశాలపై మాట్లాడారు. స్టాక్ మార్కెట్లకు ఎన్నికలకు సంబంధం లేకున్నా.. స్థిరమైన ప్రభుత్వం ఏర్పడితే మంచి పనితీరు ఉంటుందని అమిత్ షా చెప్పారు. "మాకు 400కు పైగా ఎంపీ సీట్లు వస్తాయి. స్థిరమైన మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. దీనితో షేర్ మార్కెట్ కూడా పెరుగుతుంది" అని పేర్కొన్నారు. బిజెపి, దాని మిత్ర పక్షాలు భారీగా సీట్లు సాధించడం ఖాయమన్నారు.

## సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మావైపే : కిషన్‌రెడ్డి

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు రానున్నాయని, దేశమంతా ప్రజాస్వామ్య పండగ జరుపుకుంటామని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, కుంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ కొత్త శక్తిగా మారుతుందని పేర్కొన్నారు. 2023 ఎన్నికల్లో ఇతర పార్టీలకు ఓటు వేసిన వారంతా.. ఈసారి బీజేపీకి మద్దతుగా నిలిచారని స్పష్టం చేశారు.



యువకులు, మహిళలు ఏకమై బీజేపీని ఆదరించారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తగ్గినా.. పోలైన ఓట్లు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని మాకు సమాచారం వచ్చిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. "2019 పార్లమెంటు ఎన్నికల్లో 62.7శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి పోలింగ్ పర్సెంటేజ్ 65 శాతం దాటుతుందని తెలుస్తుంది. అన్ని నియోజకవర్గాల్లో బీజేపీకి ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా.. మోదీకి అండగా నిలిచారు. 2023 ఎన్నికల్లో ఇతర పార్టీలకు వేసిన వారంతా.. ఈసారి బీజేపీకి మద్దతుగా నిలిచారు. యువకులు, మహిళలు ఏకమై బీజేపీని ఆదరించారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తగ్గినా.. పోలైన ఓట్లు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని మాకు సమాచారం వచ్చింది. ఓటింగ్ తగ్గటానికి చాలా కారణాలున్నాయి. చాలామంది ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు వెళ్లడం, తదితర కారణాలతో ఓటింగ్ తగ్గిందని తెలుస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. "ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం సంతోషకరం.

## సికింద్రాబాద్‌లో బీజేపీ విజయం ఖాయం..

"ఓటింగ్ శాతంతో సంబంధం లేకుండా సికింద్రాబాద్‌లో బీజేపీ విజయం సాధిస్తుంది. అందులో అనుమానం లేదు. అర్బన్ ఏరియాలో ఓటర్ లిస్టుకు సంబంధించిన సంస్కరణలు జరగాలి. ఓటర్ లిస్టును ప్రభుత్వం వెరిఫికేషన్ చేయాలి. చనిపోయిన ఓటర్ల పేర్లు ఇచ్చినా తొలగించ లేదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వేల ఓట్లను తొలగించారు. వేల ఓట్లను డిలీట్ అని పేర్కొన్న జాబితాను నిన్న రాత్రే మాకు ఇచ్చారు. కుట్రపూరితంగా ఈ తొలగింపు జరిగింది. ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తే బాగుండేది.
మా ఇంట్లో నా ఓటు ఒక దగ్గర, మా బాబు ఓటు మరో దగ్గర ఉంది. రానున్న రోజుల్లో దీనిపై ఆలోచన చేసి చాలా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఈ పండుగను ప్రజాస్వామ్య పండుగలా జరుపుకోవాలని మోదీ చెప్పారని మాత్రమే తాను చెప్పాను. మోడీ పేరును తెలంగాణాలో నిషేధించారా? కాంగ్రెస్ నేతల మాటలు అర్థరహితం. ఈ స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారింది. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి నేతృత్వం వహించినన్ని రోజులు బీజేపీకి డోకా లేదు. కాంగ్రెస్ పార్టీ కోసం మజ్లిస్ కార్యకర్తలు పని చేశారు" అని కిషన్ రెడ్డి ఆరోపించారు.

# సంపాదకీయం

## కూటమిలో కుమ్ములాటలు

కేంద్రంలో అప్రతిహతంగా కొనసాగుతున్న మోడీ నేతృత్వం లోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ముగింపు పలకాలన్న ప్రధాన లక్ష్యంతో విపక్షాల సమైక్య 'ఇండియా' కూటమిలో కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. సీట్ల సర్దుబాటు నుంచి ప్రచారాల వరకు ఎక్కడో ఒక చోట పొరపొచ్చాలు కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల కూటమి ఒప్పందానికి విరుద్ధంగా కొన్ని పార్టీలు తమ అభ్యర్థులను నేరుగా పోటీలోకి దింపాయి. ఇప్పటికీ పశ్చిమబెంగాల్, ఢిల్లీ, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాల్లో కూటమి ఐక్యత అంతగా కనిపించడం లేదు. జాతీయ స్థాయిలో తామంతా కూటమి లోనే కలిసికట్టుగా ఉన్నామని చెబుతున్నా ఆయా రాష్ట్రాల క్షేత్రస్థాయిలో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు వ్యవహరిస్తున్నాయి కేరళలోని కూటమి పార్టీల మధ్యనే తీవ్ర పోటీ ఏర్పడడం చర్చనీయాంశం అవుతోంది. కేరళలో సిపిఎం నేతృత్వం లోని లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) వామపక్ష ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉంది. అయితే ఇక్కడ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీయే. జాతీయ స్థాయిలో ఈ రెండు పార్టీలు మిత్రపక్షాలు అయినప్పటికీ కేరళలో మాత్రం పోటీపడుతున్నాయి. ముఖ్యంగా కేరళలోని వాయినాడ్ నియోజకవర్గంలో పోరు తీవ్ర స్థాయిలో ఉంది. వాయినాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) మద్దతుతో పోటీలో ఉండగా, ఎల్‌డిఎఫ్ తరపున సిపిఐ సీనియర్ నాయకురాలు అన్నేరాజా రంగంలో ఉన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా సిపిఐ తరపున పిపి సునీల్ పోటీ చేశారు. బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కె. సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. రాహుల్‌కు వామపక్షాల నుంచే కాకుండా బిజెపి నుంచి కూడా పోటీ తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) అధినేత , ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ అవినీతి ఆరోపణలు చేస్తూ బహిరంగంగా విమర్శిస్తున్నారు. అవినీతి కేసులతో పినరయి విజయన్‌కు ప్రత్యక్షంగా సంబంధాలు ఉన్నట్టు ఎలాంటి రుజువులు లేకపోయినా, ఉన్నట్టు అపోహలు సృష్టిస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) లేదా సిబిఐ పినరయిని అరెస్ట్ చేసి ఎందుకు విచారించడం లేదని ప్రశ్నిస్తున్నారు. తిరువనంతపురం విమానాశ్రయం ద్వారా స్మగ్లింగ్ అయిన బంగారం కేసులో పినరయి విజయన్‌కు సంబంధం ఉన్నట్టు ప్రచారం చేస్తున్నారు. ఈ స్మగ్లింగ్ కేసు నిందితుల్లో కొందరితో పినరయి విజయన్ మాజీ ప్రైవేట్ సెక్రటరీ, సీనియర్ ఐఎఎస్ అధికారికి సన్నిహిత సంబంధం ఉన్నట్టు కేవలం అనుమానాలే ఉన్నాయి. వీటిని ఆసరా చేసుకుని పినరయిని కేసులో ఇరికించాలన్న ప్రయత్నాలు కూడా జరిగాయి. ఇదే విధంగా విజయన్‌పై వ్యతిరేకంగా యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) లోపాలను వెతుకుతోంది. దేశం మొత్తం మీద వామపక్ష పార్టీ నేతల్లో ఎవరి మీదా అవినీతి మచ్చలేదన్నది వాస్తవం. వామపక్షాలతో పోటీ పడడం యుడిఎఫ్‌కు అనివార్యమైనప్పటికీ, యుడిఎఫ్ మద్దతు ఇస్తున్న రాహుల్ పినరయిపై కేంద్ర దర్యాప్తు సంస్థలను అనవసరంగా ఉసి గొలుపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర దర్యాప్తు సంస్థలకి యుడిఎఫ్ అనుకూల వైఖరి ప్రదర్శిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి కాంగ్రెస్‌ను వామపక్షాలకు దూరం చేస్తోంది. ఇది కూటమిలో చీలికకు దారి తీయవచ్చన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ దర్యాప్తులో ఇడికి వ్యతిరేకంగా మొదటిసారి ఆందోళన సాగినప్పుడు కాంగ్రెస్ పార్టీయే ముందున్నప్పటికీ, తరువాత వెనక్కు తగ్గింది. ఇప్పుడు కేరళలో అదే పరిస్థితి కనిపిస్తోంది. సిపిఐ అభ్యర్థి అన్నేరాజాపై కూడా రాహుల్‌కు మద్దతు ఇస్తున్న పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తుండడం, సిపిఐకి ఏం చేయాలో పాలుపోవడం లేదు. కూటమి లక్షాలకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో కొన్ని చోట్ల కూటమిలోని పార్టీల పైనే వ్యతిరేక ప్రచారం సాగించడం కాంగ్రెస్ ద్వంద్వ రాజకీయ వైఖరిని చాటుతోంది. కేరళలో వటకర నియోజక వర్గ సిపిఎం అభ్యర్థిని కెకె శైలజకు మద్దతుగా ఇటీవల ప్రచారం సాగించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కాంగ్రెస్ వైఖరిని తూర్పార బట్టారుకెకె శైలజపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన ప్రచారం జరుగుతుండడం వెనుక కాంగ్రెస్ మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ప్రోత్సాహం ఉంటోందని సిపిఎం ఆరోపిస్తోంది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసింది. వాయినాడ్‌లో ఎల్‌డిఎఫ్ తరపున పోటీలో ఉన్న సిపిఐ అభ్యర్థిని అన్నేరాజాపై కూడా వ్యతిరేక ప్రచారం సాగుతోంది. ఈ వైఖరిని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా కూడా ఆక్షేపించారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను అరెస్టు చేయాలని రాహుల్ డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. ఇండియా కూటమికి ఇంకా ప్రధాని అభ్యర్థి ఖరారు కాలేదు. ఈ నేపథ్యంలో రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా ఇండియా కూటమి నిర్ణయించాలనుకుంటే దానికి వామపక్షాలు అంగీకారం తెల్పకపోవచ్చు.

# పూర్వ ఉమ్మడి శామీర్ పేట మండలంలో ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్

- తన ఓటు హక్కు వినియోగించుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ గౌతం
- పార్లమెంట్ ఎన్నికల్లో స్వేచ్ఛగా వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు








**శామీర్ పేట (గరుడ వార్త):** శామీర్ పేట పోలింగ్ కేంద్రాలను బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. మూడు చింతలపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రంలను మేడ్చల్ డిసిపి నీతిక పంత్ సందర్శించి పరిశీలించారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలో 69.12 శాతం ఓట్లు పోలయ్యాయి. ఉమ్మడి శామీర్ పేట మండలం లో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం శామీర్ పేట్, మూడు చింతలపల్లి మండలాల తో పాటుగా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోను ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక తూముకుంట మున్సిపల్, శామీర్ పేట మండలం, మూడు చింతలపల్లి మండలంలో వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, వికలాంగులు, మహిళలు, యువతీలు, యువకులు ఎంతో ఉత్సాహంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొన్నారు.



**అంతాయిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్....**
తూముకుంట మున్సిపల్ పరిధిలోని అంతాయిపల్లిలో జిల్లా కలెక్టర్ గౌతమ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ సరళి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన నాయకులు....**
ఉమ్మడి శామీర్ పేట మండలం లోని పలు పోలింగ్ కేంద్రాలను నాయకులు సందర్శించి పోలింగ్ సరళి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రం శామీర్ పేట పోలింగ్ కేంద్రంలోఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పోలింగ్ సరళి విధానాన్ని పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శామీర్ పేట పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ఉమ్మడి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ విధానాన్ని అడిగి తెలుసుకున్నాడు. బొమ్మ రాస్ పేటలో నక్క ప్రభాకర్ గౌడ్ తన ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ మూడు చింతలపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.

ఉమ్మడి మండలంలో పోలింగ్ 69. 12 శాతం ఓట్లు పోలైనట్టు ఉమ్మడి మండలం ఎన్నికల అధికారులు తెలిపారు. మొత్తం 77,482 మంది ఓటర్లు ఉండగా 53,559 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి మండలంలోని తూముకుంట మున్సిపల్ లో 59. 58 శాతం ఓట్లు పోలయ్యాయి. మున్సిపల్ లో మొత్తం 24 002 మంది ఓటర్లు ఉండగా 14, 301 ఒక మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శామీర్ పేట మండలంలో 68. 54 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 33,215 మంది ఓటర్లు ఉండగా 22,767 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడు చింతలపల్లి మండలంలో 81.38 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 20,265 మంది ఓటర్లు ఉండగా 16,491 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి మండల పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి.. ఈసీకి బీజేపీ ఫిర్యాదు.. అసలేం జరిగిందంటే..

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీకి ఎన్నికల సంఘం ఫిర్యాదు చేసింది. ఓటు వేసిన తర్వాత ప్రెస్ మీట్ పెట్టి రాజకీయ వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనల కింద చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఈసీకి రఘునందన్ ఫిర్యాదు చేశారు. కొడంగల్‌లో సీఎం ప్రెస్‌మీట్ పెట్టి మోదీ, బీజేపీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. రేవంత్‌పై చర్యలు తీసుకోవాలంటూ రఘునందన్ కోరారు. కాగా.. ఓటు వేసేందుకు కుటుంబసభ్యులతో కొడంగల్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. జిల్లా పరిషత్ స్కూలులోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేసిన అనంతరం స్థానికులతో మాట్లాడారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ఇదిలాఉంటే.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ సైతం ఫిర్యాదు చేసింది. ఓటు వేసి మీడియాతో మాట్లాడుతూ మోదీ పేరును



ప్రస్తావించినందుకు కేసు నమోదు చేయాలంటూ సీఈఓ వికాస్ రాజ్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది.. ఆ తర్వాత బీజేపీ రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసింది. కఈ ఫిర్యాదులపై ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది చర్చనీయాంశంగా మారింది.

# తెనాలిలో ఓటరుపై చేయిచేసుకున్న ఎంఎల్ఏ అన్నాబత్తుని

తెనాలి: ఓ పోలింగ్ బూత్ లోకి ఎంఎల్ఏ అన్నాబత్తుని శివ కుమార్ వెళుతుండగా, క్యూ లైన్ లో నిలుచున్న గొట్టి ముక్కల సుధాకర్ అనే వ్యక్తి అభ్యంతరం చెప్పాడు. లోపలికి వెళ్లొద్దని అన్నాడు. దాంతో ఎంఎల్ఏ రెచ్చిపోయి అతడి చెంప చెళ్లుమనిపించాడు. దానికి ఆ ఓటరు కూడా తీవ్రంగానే స్పందించాడు. ఇప్పుడు ఈ వీడియో వైరల్ అవుతోంది. కాగా ఓటరుపై చేయి చేసుకున్న ఎంఎల్ఏ పై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఈసి ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ పూర్తయ్యే వరకు ఎంఎల్ఏ అన్నాబత్తుని శివ కుమార్ ను గృహ నిర్బంధంలో ఉంచాలని ఆదేశంలో పేర్కొంది.



# శామీర్ పేటలో లోక కళ్యాణార్థం శత చండీ హోమం





**శామీర్ పేట, (గరుడ వార్త):** లోక కళ్యాణార్థం శామీర్ పేటలో శత చండీ హోమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లో గత మూడు రోజులుగా గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో శత చండీ హోమం జరిపారు. మొదటిరోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, వృత్తికరణం, స్థాపితా దేవతా ఆహ్వానంతో ప్రారంభించారు. మూడు రోజులుగా 13 మంది వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య పూజలు చేశారు. శత చండి పారాయణం, శత చండి హోమం నిర్వహించి చివరి రోజు ఆదివారం పూర్ణాహుతి గావించారు.

# అలియాబాద్ గ్రామంలో ఈసారి కూడా ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### - సతీ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ నాయకులు, మాజీ అలియాబాద్ గ్రామ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి

**శామీర్ పేట (గరుడ వార్త) :** ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఓటరు విధిగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సీనియర్ నాయకులు, మాజీ అలియాబాద్ గ్రామ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం శామీర్ పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో సతి సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అలియాబాద్ గ్రామంలో నిర్ణీత సమయంలోనే ఎన్నికల సిబ్బంది పోలింగ్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చారని అన్నారు.



కాగా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం, ఇతర పార్లమెంట్ నియోజకవర్గాలతో పోల్చుకుంటే ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడం బాధాకరమన్నారు. ముఖ్యంగా కొందరు విద్యావంతులు, ఉద్యోగస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆసక్తి చూపించకపోవడం సరైనది కాదన్నా వాస్తవాన్ని గుర్తించాలని ఆయన కోరారు. తమ విలువైన ఓటు వినియోగించి సరైన నాయకున్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటర్ పాత్ర కీలకమన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని కమటం కృష్ణారెడ్డి ఆకాంక్షించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి పరాభవం తప్పదు: కెసిఆర్



సిద్దిపేట: ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా తన స్వగ్రామం చింతమడకలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ తన సతీమణితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ కూటమిలో చేరబోమని కెసిఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పోలింగ్ బాగా జరుగుతోందని, ఎన్నికల తర్వాత దేశంలో ప్రాంతీయ పార్టీలదే కీలకపాత్ర వహిస్తారని జోస్యం చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి పరాభవం తప్పదన్నారు.

# మన ఓటుకు ఏదీ నైతిక కొలమానం?

## ఏపీలో హింసాత్మక ఘటనలపై ఎలక్షన్ కమిషన్ సీరియస్



వాగ్వాదాలతోనే ఆగలేదు. జబ్బలు కొట్టుకున్నారు. తొడలు చరుచుకున్నారు. రాళ్లు గాలిలోకి లేచాయి. కర్రలు రక్తం కళ్లచూశాయి. ఓటరు చైతన్యం పోటెత్తిన ఏపీలో కొన్నిచోట్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నాయి.

ఓ చోట ఎమ్మెల్యే ఓటరు చెంప ఛెళ్లుమనిపిస్తే.. ఆ ఓటరు అంతేవేగంగా స్పందించడంలో తెనాలి నియోజకవర్గంలో బ్రేకింగ్ న్యూస్గా మారిపోయిందా సీన్. ఎమ్మెల్యే ఎందుకు కొట్టారు.. అంతకుముందు ఓటరు ఏమన్నాడన్నదానికంటే పోలింగ్కేంద్రంలో ఈ చెంపదెబ్బ సీన్ మాత్రం క్షణాల్లో వైరల్ అయింది. ఈ ఘటనపై సీరియస్ అయిన ఈసీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్పై చర్యలకు ఆదేశించింది.

పంతాల పల్నాడులో ఊహించినట్లే పోలింగ్ కేంద్రాల దగ్గర పంతం నీదా నాదా అన్నట్లు తలపడ్డారు రెండుపక్షాల కార్యకర్తలు. మాచర్ల నియోజకవర్గంలోని రెంటాలలో వైసీపీ మద్దతుదారుల దాడిలో టీడీపీ ఏజెంట్ల తలలు పగిలాయి. కాస్త గ్యాప్లోనే సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని టీడీపీ టార్గెట్ చేసింది. పాల్వాయి జంక్షన్ దగ్గర పిన్నెల్లి కారుపై దాడి.. మాచర్ల మంటకు ఇంకాస్త ఆజ్యంపోసింది. పోలింగ్ పరిశీలించేందుకు వెళ్లినప్పుడు టీడీపీ కార్యకర్తలు వెళ్ళినప్పుడు టీడీపీ కార్యకర్తలు దాడికి దిగటంతో మాచర్ల ఎమ్మెల్యే కారు అద్దాలు పగిలాయి.

మాచర్ల నియోజకవర్గంలోని రెంటచింతల మండలం జెట్టిపాలెంలో టీడీపీ కార్యకర్తలు %జుఎవీ%లని పగలగొట్టటంతో పోలింగ్ నిలిచిపోయింది. గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో దొంగ ఓట్లు వేస్తున్నారన్న ఆరోపణలతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. పోలింగ్ కేంద్రానికి వచ్చిన రజిని, అప్పిరెడ్డి అధికారులతో వాగ్వివాదానికి దిగారు. పోలింగ్ కేంద్రం బయట గుమిగూడిన కార్యకర్తలను పోలీసులు లాఠీఛార్జి చేసి చెదరగొట్టారు. టీడీపీ, వైసీపీ పరస్పర దాడులతో రణరంగంగా మారింది పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేట. టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు కారుపై పోలింగ్ కేంద్రం దగ్గర కొందరు దాడి చేశారు. తర్వాత వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఇంటిపై టీడీపీ కార్యకర్తలు దాడిచేయటంతో పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. గోపిరెడ్డి ఆస్పత్రిపై రాళ్లు రువ్వి.. కార్ల అద్దాలను ధ్వంసంచేశారు కొందరు యువకులు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని దొడ్లేరుతో పాటు మరికొన్ని గ్రామాల్లో రెండుపార్టీల మద్దతుదారులు ఘర్షణలకు దిగారు. పల్నాడులో మరికొన్ని చోట్ల కూడా చెదురుమదురు ఘటనలు జరిగాయి. పోలీసుల ఉదాసీనతతోనే వైసీపీ మద్దతుదారులు రెచ్చిపోయారని టీడీపీ ఆరోపిస్తే, ఓటమి భయంతోనే టీడీపీ ఘర్షణలు సృష్టించిందని ఆరోపించారు నర్సరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్కుమార్యాదవ్. పోలింగ్ ముగిసే సమయంలో కృష్ణాజిల్లాలోని గన్నవరంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇక పెనమలూరు నియోజకవర్గంలో పోలింగ్ చివరి గంట హైడ్రామా చోటుచేసుకుంది. దొంగ ఓట్లు వేసేందుకు బయటి ప్రాంతాలనుంచి వచ్చారని ఆరోపిస్తూ టీడీపీ నిరసనకు దిగింది. వైసీపీ, టీడీపీ శ్రేణులు మోహరించటంతో పోరంకి పోలింగ్ కేంద్రం దగ్గర పోలీసులు అలర్ట్ అయ్యారు. ప్రధాన పార్టీల అభ్యర్థులిద్దరూ అక్కడికి చేరుకోవటంతో వాతావరణం వేడెక్కింది. రాళ్లదాడికి దిగిన రెండు వర్గాలను లాఠీఛార్జి చేసి చెదరగొట్టారు.

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి చంద్రశేఖర్పై దాడికి కొందరు ప్రయత్నించటంతో తీవ్ర ఉద్రిక్తత రేగింది. పుల్లలచెరువు మండలంలోని పోలింగ్ కేంద్రంలో దాడిని అడ్డుకునేందుకు కానిస్టేబుల్ తుపాకీలోడ్ చేస్తుండగా మిస్ఫైర్ అయింది. ఈ ఘటనలో పోలీస్ సహా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనతో కాసేపు పోలింగ్ నిలిచిపోయింది. దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో కూడా వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణతో కొందరు గాయపడ్డారు.

నీ పెతాపమో నా పెతాపమో అన్నట్టుండే రాయలసీమలోనూ పోలింగ్ ఘర్షణలు హడలెత్తించాయి. ఎప్పుడూ కాకమీదుండే తాడిపత్రి రాజకీయం పోలింగ్రోజు కూడా తొడలు కొట్టింది. ఉప్పునిప్పులాంటి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్రెడ్డి ఎదురుపడటంతో తాడిపత్రి వణికిపోయింది. రెండువర్గాలు రాళ్లు రువ్వుకోవటంతో ఓ కానిస్టేబుల్కి గాయాలయ్యాయి. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కారు అద్దాలు పగిలాయి. ఆ ఇద్దరికీ నచ్చజెప్పి అక్కడినుంచి పంపించేసరికి పోలీసుల తలప్రాణం తోకకొచ్చింది.

తిరుపతి జిల్లా బ్రాహ్మణకాకలో దొంగ ఓట్ల వివాదంతో రెండు పార్టీల మద్దతుదారులు ఘర్షణకు దిగటంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి చెదరగొట్టారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. పోలీసుల తీరుకు నిరసనగా శ్రీకాకుళం టీడీపీ అభ్యర్థి శంకర్ రోడ్డుపై బైఠాయించారు. విజయనగరంజిల్లాలోని రాజాం మండలం ఒమ్మి పోలింగ్ బూత్లో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తోపులాటతో పోలింగ్కి కాసేపు అంతరాయం కలిగింది. అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో బాహాబాహీకి దిగారు వైసీపీ, టీడీపీ కార్యకర్తలు.

ఏపీలో హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికలసంఘానికి టీడీపీ ఫిర్యాదుచేసింది. పోలీసుల ఉదాసీనతతో తమ పార్టీ అభ్యర్థులపై దాడులు జరిగాయని ఆరోపించింది. తెనాలి, మాచర్ల, అనంతపురం ఘటనలపై ఈసీ సీరియస్ అయింది. పుంగనూరు ఎస్సై సస్పెన్షన్కి ఆదేశించింది. అవాంఛనీయ సంఘటనలపై తీవ్ర చర్యలుంటాయని హెచ్చరించిన ఈసీ.. గృహనిర్బంధం తో పాటు కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించింది. మొత్తానికి పోలింగ్ కేంద్రాలకు ప్రజలు పోటెత్తినా.. అక్కడక్కడా గొడవలు అందరినీ కలవరపరిచాయి.

ప్రజాస్వామ్యాన్ని ఎన్నికల స్థాయికి దిగజార్చి చాలా కాలం అయ్యింది. ఎంతలా అంటే ప్రపంచవ్యాప్తంగా నియంతలు కూడా ఎన్నికలు అనే ముసుగు వేసుకోడానికి ఆత్రుత పడుతున్నారు. కానీ ఎన్నికలు సక్రమంగా జరిగితే ఓటు వేయడం ఏ విధంగా ప్రజాస్వామ్య ప్రక్రియో ఆలోచించాలి. ఓటు వేయడంలో ఒక ప్రత్యేకమైన వ్యవహారం ఇమిడి ఉంది. ఇందులో ప్రజలు తమకు ఉమ్మడిగా 'స్వంతమైన' దానిని ఇంకొకరి చేతికి ఉద్దేశపూర్వకంగా బదలాయించడం ఉంది. తమను తాము పరిపాలించుకొనడం అనేది ప్రజాస్వామ్యంలో ప్రజల ఉమ్మడి సంపద. ఇందులో ప్రజలందరికి భాగస్వామ్యం ఉంది. ఈ ఉమ్మడి సంపదను నిర్వహించే బాధ్యతను ప్రజలు కొద్దిమంది రాజకీయ నాయకుల చేతిలో ఓటింగ్ ద్వారా పెడతారు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రజల తరఫున, వారి స్థానంలో, వారి పరోక్షంలో కొద్దిమంది పాలించేది. ప్రజల తరఫున పాలించడం అంటేనే నిరంకుశత్వానికి అవకాశం ఉందనేది స్పష్టం. అరుదుగా తప్ప ప్రజాస్వామ్యం ఎప్పుడూ ప్రజల చేత నడిపించబడేది కాదు. అంటే మరింత జాగ్రత్తగా ఓటు వేయాలని అర్థం. పుతిన్ కూడా 97శాతం ఓట్లతో ప్రజల తరఫున ఎన్నికయినట్టు ప్రకటించుకున్నాడు. ప్రజలందరికీ మంచి చేసేదే నిజమైన ప్రజాస్వామ్యం అనే మాటను తరుచు వింటుంటాం. కానీ ప్రజలు అనే పదంలో అందరూ అనే అర్థం చరిత్రలో ఎప్పుడూ లేదు. నోరున్నవారి, బలమున్న వారి ప్రయోజనాలే ప్రజల ప్రయోజనాలుగా చలామణి అవుతూ వచ్చింది. బానిసల, కింది కులాల, స్త్రీల, శ్రామికుల ప్రయోజనాలు ప్రజల ప్రయోజనాలుగా చాలా కాలం చలామణి కాలేదు. అయినా ప్రజా ప్రయోజనం అనే మాట చాలా కాలంగా చలామణిలో ఉంది. ప్రజాస్వామ్యంలో పేదల శాతం తీవ్రంగా పడిపోలేదనేది వాస్తవం. ఆ అర్థంలో ఆచరణలో ప్రజాస్వామ్యం 'ప్రజల కొరకు' పనిచేయడం లేదు. 'అందరి ప్రయోజనాలు తీర్చుతాం' అనే వాదనను నియంతృత్వ వ్యవస్థలు కూడా వాడుకుంటాయి. అది ప్రజాస్వామ్య వ్యవస్థలకు ప్రత్యేకం కాదు. కాబట్టి ప్రజాస్వామ్యం అనే మాటను నిజమైన అర్థంలో ఏ రాజకీయ పార్టీ అయినా వాడితే, అది సమాజంలో ఎటువంటి సామాజిక బలం, గొంతు లేని అత్యంత అట్టడుగు వర్గాల ప్రయోజనాలకు ముందు పీట వేసిందా లేదా అనే నైతిక కొలమానాన్ని వెతకాలి. అంటే మెజారిటీ ప్రజల ప్రయోజనాలు అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు కొలమానం కాదని మనం గుర్తించాలి. సమాజంలో బడుగు వర్గాలు పాల్గొన్నంత చురుకుగా సంపన్నులు ఓటింగ్లో పాల్గొనరు. పేదలు డబ్బులు, వినియోగ వస్తువుల కోసం ఓట్లు వేస్తారని మధ్యతరగతి అంటుంది. మతపరమైన కారణాల రీత్యా మైనారిటీలు ఓటు వేస్తారని మెజారిటీ వాదులు అంటారు. కులం రీత్యా ఓటు వేసేవారు కూడా బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తున్నారనేది ఇంకొక ఎత్తిపొడుపు. ఈ వాదనలు అన్నీ ఏదో ఒక భావజాల ప్రభావానికి లోనై ఓటు వేసే వారికి కూడా వర్తిస్తుంది. ఇవన్నీ ఓటు వేయడానికి ఒక ప్రత్యేకమైన కారణం ఉందనే విశ్వాసం రీత్యా చేసేవే. ఏదో ఒకటి ఆశించి ఓటు వేయడం ఎప్పుడు ఒక రాజకీయ వ్యవహారమే. ఓటు వేయడం ఎలాంటి బాధ్యత, ఎవరి పట్ల బాధ్యత ప్రతి ఓటరుకు తెలుసు తన ఓటు వేల ఓట్లలో ఒక చిన్న భాగమని, తన ఓటుకు అంతిమ ఫలితానికి మధ్య ప్రత్యక్ష సంబంధం లేదని. ఎన్నికైన ప్రతినిధులు తమ అధికారాన్ని, సంపదను పెంచుకున్నంత కాలం, 'ఓటేస్తే నాకేమొస్తది' అనే వ్యవహారం చాలా సహజం. పాలన వ్యాపారం అయిన తర్వాత, ఓటరు తన ధరను ఎందుకు అడగకూడదు? డబ్బు ఆశించే ఓటర్లు ప్రజాస్వామ్యం 'ప్రజల కొరకు' అనే వాదనలోని డొల్లతనాన్ని ఎత్తి చూపుతున్నారు. సామాజిక సంబంధాలను డబ్బుమయం చేసిన మార్కెట్టు సాధించిన విజయంగా దీన్ని చూడవచ్చు. ఎటొచ్చి, లాభాలను ఆశించే రాజకీయ నాయకుడు ఎన్నికలలో పెట్టుబడి పెట్టడానికి వెనుకాడడం లేదు. ఎన్నికైన ప్రతినిధులు లాభాలు సంపాదించు కుంటుంటే ఓటింగును వ్యాపారంగా ఎందుకు పరిగణించకూడదు? ఆ లాభాల్లో భాగాన్ని ఓటరు ఎందుకు ఆశించకూడదు? తాము చేసే సేవకు (ఓటు వేసే సేవకు) సాధ్యమైనంత లాభం పొందాలని ఒక పేద ఓటరు ఆశిస్తే, అతనిని తప్పు పట్టే నైతిక హక్కు, పన్నులు చెల్లించడం తప్ప తమకు ఏమీ ఒరగదని ఓటు వేయని మధ్య తరగతికి ఉందా? పేద ఓటరును ఆడిపోసుకునే హక్కు రాజకీయ పొలంలో మేసే ధనిక వర్గానికి అసలే లేదు. ఇదంతా ప్రజాస్వామ్యంలో భాగం కాదని మనకు తెలుసు. ప్రజాస్వామ్యాన్ని అత్యంత నిమ్న వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేసేదని నిర్వచిస్తే, ఓటు వేయడాన్ని స్వప్రయోజనం కోసం వేసేదిగా పరిగణించకూడదు. అంటే నేను ఓటు వేసేది నా కంటే ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటున్న వారి తరఫునే తప్ప నా తరఫున కాదు ఈ అర్థంలో మాత్రమే ఓటు వేయడం అనేది ఒక నైతిక, సామాజిక విధి. ఎన్నుకోబడే ప్రతినిధి ప్రజల తరఫున ధర్మకర్తగా వ్యవహరించాలి. తమ మీద ఉంచిన విశ్వాసాన్ని ధ్వంసం చేయకూడదు. ప్రజాస్వామ్యానికి ఇది ఒక శక్తివంతమైన అర్థం. ఈ విస్తృతమైన అర్థాన్ని ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఒక సాధనంగా మాత్రమే భావించే వైఖరి ధ్వంసం చేసింది. అందుకే నిజమైన అర్థంలో మన ప్రతినిధి ఎలా పనిచేసాడు అనేది కాక అతను ఏ మేరకు జవాబుదారిగా మెలిగాడు అనేది ప్రజాస్వామ్యానికి కొలమానం. కానీ ఇప్పటికే తాము ఎంతో చేసాం అనేవారైనా, రాబోయే కాలంలో ఎంతో చేస్తాం అనేవారైనా తాము ప్రజలకు జవాబుదారిగా ఇప్పటివరకు ఉన్నారా, ఆ స్వభావం వాళ్ళలో ఉందా అనే విషయం చెప్పడం లేదు. ఈ అంశం ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టోలో లేకపోవడం కొట్టొచ్చేలా కనిపించే అంశం. ప్రజాస్వామిక వ్యవస్థను ధ్వంసం చేసి పేదలకు సంక్షేమాన్ని ప్రకటిస్తున్నారనేది మధ్య తరగతికి రాజకీయాల పట్ల ఉండే ఆక్షేపణ. ప్రజాస్వామ్య వ్యవస్థలుగా చలామణి అయ్యేవి తమ సమస్యలు తీర్చుతాయి అని విశ్వసించే పేదలు ఎవరూ ఈ రోజు లేరు. ఈ వ్యవస్థలు పేదల అవసరాలు తీరే విధంగా రూపొందకపోవడం వెనక మధ్య తరగతి పాత్రా ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల పట్ల కింది మధ్య తరగతికి ఉన్న తరగని ఆశ వెనక అధికారం, దాంతో వచ్చే ప్రయోజనాల పట్ల చర్చ బాహాటంగానే జరగడం చూస్తాం. కులాన్ని, మతాన్ని, డబ్బును ఎరగా వేసి ఉద్యోగాలు సంపాదించే ప్రయత్నాలు చేసేవాళ్ళు ప్రజలకు సేవ చేయడానికి చేయడం కాదు. కానీ ఈ వ్యవస్థలు ఎంతగా పేదలకు వ్యతిరేకంగా పనిచేస్తే, సమస్యల్లో ఉన్న ప్రజలు అంతగా వీటిని ధ్వసం చేసైనా తమకు న్యాయం చేస్తాననే మాయచేసే నియంతలను ఎన్నుకోడానికి సిద్ధపడతారు. బలమైన నాయకుడు అనే భావన వెనక, తమ పురోగతికి అడ్డుపడే వ్యవస్థల కన్నా బలమైన నాయకుడు అనే భావన అంతర్లీనంగా ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థల ఫలాలను కింది వర్గాల దాకా రాకుండా చేస్తే జరిగే పరిణామాలు ప్రపంచ వ్యాప్తంగా నియంతలు ఎన్నిక కావడంలో చూడవచ్చు. ప్రజాస్వామ్యానికి వస్తున్న ముప్పు గురించి వగచే మధ్యతరగతి ప్రజాస్వామ్యం పరిధిని విస్తృతం చేయడం ద్వారా మాత్రమే ఎదుర్కోగలదు. తమకు పనిచేయని ప్రజాస్వామ్యాన్ని మేమెందుకు కాపాడాలి అనే శ్రామిక వర్గం ప్రశ్నకు మధ్యతరగతి దగ్గర సమాధానం




లేదు. నమ్మకం అనే నైతిక విలువ లేకుండా ప్రజాస్వామ్య పునాదులు ఉండవు. వివక్షకు తావులేకుండా, న్యాయబద్ధంగా మనకు ప్రాతినిధ్యం వహిస్తాడు అనే నమ్మకం మీద ఆధారపడి మనం ఓటు వేయగలగాలి. మనుషుల మధ్య సంబంధాలను కలిపేది గుణాత్మకమైన ఈ విశ్వాసమే. అందుకే విశ్వాస ఘాతుకమే అన్నిటికంటే హీనమైనది. ఈ విశ్వాసం ఒక ఆదర్శం మాత్రమే కాదు, ఒక ఆచరణా మార్గం కూడా. నిత్య జీవితంలో మనం ఆందోళన చెందకుండా జీవించాలంటే మన చుట్టూ ఉన్నవారు తాము చేయాల్సిన పని చేస్తారనే నమ్మకం కలగాలి. సామాజికంగా తమకన్నా దిగువన ఉన్నవారి కోసం తాము వేసే ఓటులో ఈ నైతిక కర్తవ్యాన్ని మధ్య తరగతి గుర్తెరగాలి. ఇతర వర్గాల అభివృద్ధికి హామీ పడే పార్టీకి ఓటు వేయడంలో రాజ్యాంగ విలువైన సౌభ్రాతృత్వానికి ప్రాణం పోసే పాత్రను ప్రతి ఒక్కరు పోషించవచ్చు. మొత్తం సమాజం తరఫున ధర్మ కర్తృత్వం వహించవచ్చు. వర్గాలకు అతీతంగా 'భారతీయ ప్రజలమైన మేము' అనే అమాయకమైన రాజ్యాంగ భావనకు ప్రాణం పోయవచ్చు. రాజకీయ ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ సమాన అధికారం అనేది అమాయకమైన విషయమే. కానీ, అది కొద్దిగానైనా సాకారం కావాలంటే అధికారం చెలాయించే వాళ్లలో విశ్వాసం, ధర్మ కర్తృత్వం, జవాబుదారీతనం అనే విలువలు చాలా అవసరం. మనమున్నది ఆదర్శాలకు కాలం కానీ మాట నిజమే. కానీ ఓటు ద్వారా అధికార వ్యవస్థలను సృష్టించే వర్గాలు, ముఖ్యంగా మధ్య తరగతిలోనే ఈ ఆదర్శాలు కొద్దిగానైనా లేకపోతే, ఇక రాజ్య వ్యవస్థలో వాటిని ఆశించలేం.

## రుణమాఫీపై ఆశలు

పెద్దపల్లి : ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీలోపు రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాల మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. దీంతో జిల్లాలో 700 నుంచి 750 కోట్ల రూపాయల వరకు మాఫీ అయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున దీనికి సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం ఇంకా రూపొందించలేదు. ఎప్పటినుంచి ఎప్పటివరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తారు, గతంలో రుణ మాఫీకి అర్హత పొంది, డబ్బులు రానటువంటి రైతులకు కూడా మాఫీ చేస్తారా, లేదా అనే విషయం తెలియడం లేదు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డిసెంబర్ 9వ తేదీ నుంచే ఆరు గ్యారంటీ పథకాలతో పాటు పలు పథకాలను, 2 లక్షల రూపాయల వరకు పంట రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో మెజారిటీ సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 7వ తేదీన అధికారం చేపట్టింది. కానీ రుణమాఫీ చేయలేదు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500కే వంట గ్యాస్, ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యాన్ని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ను వినియోగించే వాళ్లకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఒక్కో నియోజవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు కేటాయించగా, లబ్ధిదారులను ఎంపిక చేసే లోపే ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. ఇంకా మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వడం, రైతు భరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు ఇవ్వడం, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వడం, 2లక్షల రుణ మాఫీ, పింఛన్ల పెంపు, యువ వికాసం పథకాలను అమలుచేయలేదు. అయితే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మాత్రం రైతులకు 2 లక్షల రూపాయల వరకు ఆగస్టు 15వ తేదీలోపు రుణ మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ అంశాన్ని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీఎం నుంచి మొదలుకుని మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల వరకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గత ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని, నాలుగు విడతల్లో డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. నాలుగేళ్లలో 25వేల వరకు రుణాలు పొందిన వారి రుణాలనే మాఫీ చేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మిగతా మంది రైతులకు డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించింది. కానీ అందరు రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేయలేదు.

## అంతు చిక్కని ఓటరు నాడి



జగిత్యాల: పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతు న్నప్పటికీ ఓటర్ల నాడీ అంతుచిక్కక ప్రదాన రాజకీయ పక్షాలు, అభ్యర్థు లు మల్లగుల్లాలు పడుతున్నారు. ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో తె లియక పోవడం, క్షేత్ర స్థాయిలో పరిస్థితి అర్థం కాకపోవడంతో నిజా మాబాద్ పార్లమెంట్ పరిధిలో బరిలోకి దిగిన మూడు ప్రధాన పార్టీల్లో ఎవరు గెలుస్తారానే దానిపై ఇప్పటికి ఒక స్పష్టత రావడం లేదు. ప్రస్తుత పరిస్థితులు మాత్రం బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ల మధ్య టఫ్ ఫైట్ నడు స్తున్నట్లు కనిపిస్తోంది. కానీ ఈ పార్టీలో ఎవరి వైపు ఓటర్లు మొగ్గు చూపే అవకాశాలున్నాయో తేలడం లేదు. రోజురోజుకు పోలింగ్ గడువు సమీపిస్తుండడంతో ఓట్ల కోసం వేట ముమ్మరం చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ లతో పాటు బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోదన్ సెగ్మెంట్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎన్ని కలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచార పర్వంలో దూసుకుపోతున్నా యి. ఒక వైపు ఓటర్ల నాడిని పసిగట్టడానికి ప్రయత్నిస్తూ..మరో వైపు ప్ర చార అస్త్రాలకు పదును పెడుతున్నాయి. ఈ సమయంలో ఓటర్ల నాడిని అంచనా వేయడంలో ప్రధాన రాజకీయ పక్షాలు ముప్పు తిప్పలు పడుతున్నాయి. తటస్థ, వలస ఓటర్లకు గాలం వేసేందుకు ఎత్తులకు పైఎత్తు వేస్తున్నా రు. జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్ తదితర పట్టణాలకు బతుకు దెరువు కోసం వెళ్లిన కుటుంబాలను కలుస్తూ...ఓటింగ్ రోజు స్వగ్రామాల కు వచ్చేలా ప్రణాళిక చేస్తున్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు చెందిన సుమారు 30 వేల పైచిలుకు ఓటర్లు బతుకు దెరువు కోసం ప ట్టణాలకు వలస వెళ్లారన్న అంచనా ఉంది. జిల్లాలోని పలు పట్టణాలు, గ్రామాలకు చెందిన పలువురు ఓటర్లు మహారాష్ట్రలోని ముంబాయి, బీ వండి, పుణే, హైదరాబాద్, సికింద్రాబాద్లోని పలు ప్రాంతాల్లో నివసి స్తున్నారు. భవన నిర్మాణ రంగం, బార్, రెస్టారెంట్, రోజువారి కూలీ, అవు ట్ సోర్సింగ్, ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. పలు వురు యువతీ యువకులు ఉన్నత విద్య, ఉద్యోగ అవసరాల నిమిత్తం హైద్రాబాద్, సికింద్రాబాద్, ముంబాయి, బెంగుళూరు ప్రాంతాల్లో ఉం టున్నారు. ఓట్ల సమయంలో స్వగ్రామానికి వస్తారు. వీరిని ప్రసన్నం చే సుకోవడానికి అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. పట్టణం నుంచి పల్లె వరకు కేడర్ను తమ పార్టీలో చేర్చురునేలా ప్ర ణాళిక చేస్తూ...ఎదుటి పార్టీకి ఝలక్ ఇస్తున్నారు. పోలింగ్కు మరో వారం రోజుల గడువు మాత్రమే ఉండగా...చేరికలకు మరింత పదును పెట్టారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. రానున్న గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలోని లీడర్లు అధికార కాంగ్రెస్పార్టీలో చేరుతు న్నా రు. దీనికి తోడు రాష్ట్రంలో అధికారంలో ఉండడం వల్ల మున్ముందు నా మినేటెడ్ పోస్టుల భర్తీలో, కాంట్రాక్టు పనులు, ఇతర వ్యవహారాల్లో అవకా శాలు దక్కుతాయన్న ఆశతో పలువురు నేతలు, కార్యకర్తలు, కుల సంఘా ల నేతలు కాంగ్రెస్లో చేరడానికి ఆసక్తిని చూపుతున్నారు. మరికొందరు తమ అక్రమ వ్యవహారాలను చక్కబెట్టుకోవడానికి, గతంలో చేసిన అక్ర మాలు బయటకు రాకుండా ఉండడానికి జాగ్రత్త పడుతూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఆరు గ్యారెంటీల పథకాలతో ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో అ ధికార కాంగ్రెస్ బరిలో నిలువగా, ప్రత్యేక రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ పథకం అందించామని బీఆర్ఎస్...తెలంగాణలో జరిగిన ప్రతీ పనిలో కేంద్రం వాటా ఉందంటూ బీజేపీ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉ ద్యోగులు, వ్యాపారులు, యువకులు, కుల సంఘాల ఓట్లు కీలకంగా మారనున్నాయి. గెలుపులో ప్రతీ ఓటు కీలకంగా మారనున్న నేపథ్యంలో పార్టీలు ఒక్కరిని కూడా వదలడం లేదు. పార్టీలకు అతీతంగా ఉన్న ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు అనుకూలంగా ఉన్న వారితో సంప్రదింపులు జరుపుతూ ఓటింగ్ శాతం పెంచుకునేలా అన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రచారంలో పైచేయి సా ధించే విధంగా జనసమీకరణ చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ అధినాయకత్వం, ముఖ్యనేతలను రంగంలోకి దింపుతూ ర్యాలీలు, కార్నర్ మీటింగ్లతో గె లుపే లక్ష్యంగా దూసుకుపోతున్నారు. ఈ మూడు పార్టీల సంగతి ఇలా ఉంటే....కొందరు స్వతంత్ర అభ్యర్థులు, చిన్నా చితక పార్టీలు సైతం ప్ర చారంలో ముందుకు సాగుతున్నారు. వార్డు, పోలింగ్ బూత్ స్థాయిలో ప్ర చారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. ప్రచారంలో ఎక్కువ మంది కార్యకర్త లు, జనం కనిపించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఎంపీ అభ్యర్థుల తరపున పార్టీలోని ముఖ్యులు గ్రామాల వారీగా పలు సామాజిక వర్గాలకు చెందిన ఓట్లను గంపగుత్తగా తమ వైపు తిప్పుకునేం దుకు అష్టకష్టాలు పడుతున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఖేడ్ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 13**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోమవారం జరుగుతున్న పోలింగ్లో ఎమ్మెల్యే తన సతీమణి అనుపమ రెడ్డి సోదరుడు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్. పండరెడ్డి.విద్యాసాగర్. వీరిశెట్టి.తదితరులు ఉన్నారు

## ఓటు వేయకుండా ఎన్నికలను బహిష్కరించిన మైలారం గ్రామస్తులు




**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 13):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం మైలారం గ్రామానికి చెందిన ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామస్తులు గతంలో ప్రకటించిన విధంగా గ్రామంలో ప్రతి ఒక్కరు ఓటు వేయకుండా ఎన్నికలను బహిష్కరించారు. ప్రభుత్వం మైనింగ్ అధికారులు లీజు పేరుతో తమ గ్రామ సమీపంలో ఉన్న గుట్టను మైనింగ్ పేరుతో తవ్వకాలు జరపడాన్ని వారు నిరసిస్తూ గతంలో ఆందోళన చేపట్టారు.మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్నాయని అధికారులు చెప్పడంతో ప్రభుత్వ అధికారుల నిర్ణయాన్ని నిరసిస్తూ తమ గ్రామాల్లో ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు గతంలో ప్రకటించిన విధంగానే మైలారం గ్రామంలో గుట్ట తవ్వకాలకు నిరసనగా ఎన్నికలను బహిష్కరిస్తూ ఓటర్లు తమ ఓటు వేయకుండా తమ ఇళ్లకే పరిమితమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల అధికారులు గ్రామాల్లో ఏర్పాటు చేసిన బూతుల్లో ఓటర్లు లేక వెలవెలబోయాయి.

## సతీ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న డిసిసి వైస్ ప్రెసిడెంట్




**నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మే 13,):**

నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు దంపతులు ఎన్నికల సందర్భంగా సోమవారం అచ్చంపేట పట్టణంలోని 226వ బూత్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు. ఓటు మన ప్రాథమిక హక్కు అని అన్నారు. ఓటు హక్కుతో రాజకీయ నేతలు తలరాతలు మార్చవచ్చునని, ఓటు ఎంతో విలువైందని అన్నారు.

## పోలింగ్ సరళని పర్యవేక్షించిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 13):**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం నాగర్ కర్నూలు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలం, వంగూరు మండల కేంద్రం, చారకొండ మండల కేంద్రం మరియు తిమ్మాయిపల్లి గ్రామాలలో పోలింగ్ సరళని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలు తమ ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలని రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు అని, ఓటు చాలా విలువైందని అన్నారు. ఒక్క ఓటుతోనే పార్టీల అభ్యర్థుల తలరాతలు మారుతాయి అని అన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకుని మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు





**ఉమ్మడి మెదక్ జిల్లా మే 13:**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన ఎంపీ ఎన్నికల్లో జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు రామయంపేట మండలం కోనాపూర్ లో పద్మా దేవేందర్ రెడ్డి, చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ సైతం ఓటు వేశారు. జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి, జిల్లా కలెక్టర్ మెదక్ మండలం ఔరంగాబాద్ లో ఓటు వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఓటు వేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాక మండలం బొప్పాపూర్ లో తన ఓటు వేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు వారి వారి ఓట్లను వేసి పోలింగ్ కేంద్రాల వద్ద కు వెళ్లి పరిశీలించారు. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఓటర్లను ఓటు వేసేందుకు మంచి కృషి చేశారు. ఉదయం నుండి యువకులు, మహిళలు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా హవేలీ గణపురం మండలం ఔరంగాబాద్ గ్రామంలో ఓటు వేశారు. గిరిజన తండాల నుండి ట్రాక్టర్ల పై పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి మహిళలు దారులు తీరి తమ ఓటు వినియోగించుకున్నారు. యువకులు, తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలోని పోలింగ్ చల్లూర్ జెడ్ పి ఎస్ ఎస్ లో



**హుజురాబాద్ నియోజకవర్గం మే 13**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో జిడ్పి,ఎస్,ఎస్ బాలుర పాఠశాలలో ఈరోజు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రశాంత వాతావరణంలోని చల్లూరు గ్రామంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఇట్టి కార్యక్రమంలోని చల్లూరు గ్రామ ప్రజలు మహిళలు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఓటర్ను కాలితో తన్నిన ఎంపి అభ్యర్థి సోదరుడు



**నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 13**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ సోదరుడు నగేష్ షెట్కార్ ఓ ఓటరును కాలితో తన్నారు .నారాయణఖేడ్ లోని పోలింగ్ కేంద్రం వద్ద ఈ ఘటన జరిగింది. నగేష్ షెట్కార్ పై ఈసి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు

## ఓటు హక్కును వినియోగించుకున్నా తెరాస పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 13**

పరిగి పట్టణంలో గర్ల్స్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి శ్రీ దీప్తి రెడ్డి స్వర్గీయ శ్రీ కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజ దేవి అర్చన రెడ్డి ,తెరాస పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి , అన్వర్ సెట్ , తదితరులకు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు వోడితల ప్రణవ్



**హుజురాబాద్ నియోజకవర్గం మే 13**

జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో ని మూల మలుపు వద్ద చెట్టును ఢీ కొట్టిన కారు. వరంగల్ నుండి కాల్వశ్రీరాంపూర్ మండలం బేగంపేటకు గ్రామానికి ఓటు వేయడానికి వెళుతున్న క్రమంలో కారు ప్రమాదం. కారు లో ప్రయాణిస్తున్న వారు శ్రీనివాస్ రమ దంపతుల తోపాటు చిన్న పాప వుంది. అదే దారిలో వావిలాల నుండి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వస్తున్న దారిలో ప్రమాద జరిగిన సంఘటన చూసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ గారు ప్రమాదం లో గాయపడిన వారికి సహాయక చర్యలు చేపట్టారు... 108 కాల్ చేసి అంబులెన్స్ ను రప్పించారు.. బాధితులను మెరుగైన వైద్యం కోసం వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## ఓటు హక్కును వినియోగించుకున్న బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్



**జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి:**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం డోంగ్లి మండలంలోని సిర్పూర్ గ్రామంలో జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మీడియా సమక్షంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరడం జరిగింది.

## విజయం వైపు బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

### - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి



**నాగర్ కర్నూల్ జిల్లా (మే 13):**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, విజయ వైపు దూసుకెళ్తున్నాడని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి తన అభిప్రాయం వెలిబుచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని పరిశీలించిన అనంతరం ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానం బిజెపి కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఎన్నికల ఓటింగ్ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, బిజెపి మండల అధ్యక్షుడు గోలి రాజు, కిసాన్ మోర్చా నోముల చంద్రయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రధాని నరేంద్ర మోడీ అభిమాని నోముల శంకర్ గౌడ్ తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తూ సామాజిక మాధ్యమాలలోపోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

### -జిల్లా ఎస్పీగైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 13):**

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా విద్వేషకర,రెచ్చగొట్టే,అనుచిత పోస్టులపై నిఘా ఉంటుందని,సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ.లోకసభ సాదారణ ఎన్నికల నియమావళి అమల్లో వున్నందున నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ స్టేషన్ ల పరిధిలో సోషల్ మీడియా పోస్టులపై మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ వుంటుందని అన్నారు. కావున విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులతో రాజకీయ పార్టీ అభ్యర్థుల మద్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్న గ్రూప్ సభ్యులు మరియు అడ్మిలాపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటాం అని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించు కున్న బిజెపి అభ్యర్థి భారత్ ప్రసాద్



**నాగర్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 13):**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తన స్వగ్రామమైన గుండూరు గ్రామంలో తన తల్లితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

## నర్సాపూర్ పట్టణంలో ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పోలింగ్ సరళి పరిశీలిస్తున్న ఐజి రంగనాథ్



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి మే 13:**

మల్టీ జోన్ -1 ఐజి శ్రీ రంగనాథ్ సోమవారం మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. అలాగే ప్రజలు ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కుటుంబ సభ్యులతో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**హుజురాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మే 13**

ఎప్పుడు ఎప్పుడా మీ అని ఎదురు చూస్తున్నా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం రానే వచ్చేసింది.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రధాన పార్టీ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుజురాబాద్ మండలము సింగపూర్ గ్రామంలో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈ సందర్భంగా ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ వేసవి కాలం అధికంగా ఉండడం వలన ఓటర్లు తొందరగా పోలింగ్ బూత్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని,కొత్తగా వచ్చిన ఓటర్లు తమ యొక్క ఓటును భాద్యతగా వినియోగించుకోవాలని కోరారు.దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక కాబట్టి ప్రతి ఒక్కరూ తనవంతు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

# బ్యాంకింగ్ సమస్యలు వేధిస్తున్నాయా...?



ఏటీఎం ఉపసంహరణలు, బౌన్స్ అయిన చెక్కులు, కనీస నిల్వలను నిర్వహించడంలో వైఫల్యం వంటి సేవలకు బ్యాంకులు విధించే అధిక రుసుములను కస్టమర్లు తరచుగా ఉదహరించే సాధారణ ఫిర్యాదులు ఉన్నాయి. కొన్ని ఫిర్యాదులు వ్యక్తిగత బ్యాంకులకు అంతర్గతంగా ఉంటాయి. బ్యాంకింగ్ ఇన్నర్ సర్కిల్స్ నుంచి పరిష్కారం అవసరం. ఇది సరిపోని కస్టమర్ సేవ వంటి సమస్యలను కలిగి ఉండవచ్చు. ఖాతాదారులు తరచూ బ్యాంకులు అందించిన సబ్‌పార్ కస్టమర్ సేవ గురించి బాధపడుతున్నారు. ఇటీవల కాలంలో బ్యాంకింగ్ కస్టమర్లు విపరీతంగా పెరిగారు. కస్టమర్లు తరచుగా అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. వారి

## వారికి ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కారం

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కోరుకుంటారు. ఏటీఎం ఉపసంహరణలు, బౌన్స్ అయిన చెక్కులు, కనీస నిల్వలను నిర్వహించడంలో వైఫల్యం వంటి సేవలకు బ్యాంకులు విధించే అధిక రుసుములను కస్టమర్లు తరచుగా ఉదహరించే సాధారణ ఫిర్యాదులు ఉన్నాయి. కొన్ని ఫిర్యాదులు వ్యక్తిగత బ్యాంకులకు అంతర్గతంగా ఉంటాయి. బ్యాంకింగ్ ఇన్నర్ సర్కిల్స్ నుంచి పరిష్కారం అవసరం. ఇది సరిపోని కస్టమర్ సేవ వంటి సమస్యలను కలిగి ఉండవచ్చు. ఖాతాదారులు తరచూ బ్యాంకులు అందించిన సబ్‌పార్ కస్టమర్ సేవ గురించి బాధపడుతున్నారు. సుదీర్ఘ నిరీక్షణతో పాటు కస్టమర్ కేర్ నుంచి సరైన స్పందన రాకపోవడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో? తెలియక ఇబ్బందిపడుతూ ఉంటారు.

# అమ్మకాల్లో మారుతి జోరు...!



కార్లను మారుతి కంపెనీ మార్కెట్లోకి తీసుకొస్తుంది. ఈ తరుణంలో కంపెనీ అమ్మకాలు జోరందుకుంటాయి. కొన్నేళ్లగా మారుతికి చెందిన కార్లు విపరీతంగా అమ్మకాలు జరుపుకుంటూ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తున్నాయి. ఇదే సమయంలో కొత్త కొత్త మోడళ్లను వినియోగదారులకు పరిచయం చేస్తూ ఆకటటుకుంటోంది. తాజాగా విడుదలయిన లెక్కల ప్రకారం మారుతి కార్లు అత్యధికంగా సేల్స్ జరుపుకున్నాయి. ఆ వివరాల్లోకి వెళితే.. హ్యాచ్ బ్యాక్ నుంచి ఎస్ యూవీ వరకు వివిధ వేరియంట్లను మారుతి ఉత్పత్తి చేస్తుంది. అన్ని రకాల కార్లను అందుబాటలోకి తీసుకురావడం వల్ల మారుతిని వినియోగదారులు ఆదరిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో మారుతి సుజుకీ ఎగ్జిక్యూటీ కమిటీ సభ్యుడు శశాంక్ శ్రీ వాస్తవ్ అమ్మకాల గురించి ఆసక్తికర విషయాలను బయటపెట్టారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి మారుతి సుజుకి 2,135,322 యూనిట్లను అమ్మకాలు చేసింది. ఇందులో అత్యధికంగా దేశీయ విక్రయాలు 1,793, 644 యూనిట్లు ఉన్నాయి. ఎగుమతులు 283,067 ఉన్నాయి. వివిధ మోడళ్లు మారుతి నుంచి రిలీజ్ అయినా ఈ ఏడాది మాత్రం హ్యాచ్ బ్యాక్ లు, సెడాన్ ల కంటే ఎస్ యూవీ అమ్మకాలు పెరిగాయి. గతంలో మారుతి వ్యాగన్ ఆర్ అత్యధికంగా సేల్స్ నమోదు చేసుకున్నప్పటికీ 2023-24లో మాత్రం స్వల్పంగా క్షీణించింది. SUV విభాగాలను ఆదరిస్తున్న క్రమంలో గ్రాండ్ విటారా, బ్రెజ్జా, ఫ్రాంటెక్స్ ను ఆదరించే అవకాశం ఉందని తెలుస్తోంది. పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ ఎస్ యూవీ కార్లను కోరుకుంటున్నారు. ముఖ్యంగా సీఎన్ జీ వెర్షన్ ను ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఎస్ యూవీలతో పాటు ఎంపీవీలు కూడా వృద్ధిని సాధించాయి.

# దేశీయంగా తొలి వాణిజ్య క్రూడాయిల్ స్టోరేజీ!



క్రూడాయిల్ సరఫరాలో ఒడిదుడుకులు ఏవైనా తలెత్తితే సమర్థంగా ఎదుర్కొనేందుకు దేశీయంగా తొలి వాణిజ్యపరమైన వ్యూహాత్మక ముడిచమురు స్టోరేజీ యూనిట్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. కర్ణాటకలోని పాదూర్‌లో 2.5 మిలియన్ టన్నుల నిల్వ సామర్థ్యంతో భూగర్భంలో ముడిచమురు నిల్వ కోసం స్టోరేజీని నిర్మించేందుకు (పాదూర్ 2) ఇండియన్ స్ట్రాటెజిక్ పెట్రోలియం రిజర్వ్ (ఐఎస్పీఆర్ఎల్) బిడ్లను ఆహ్వానించింది. బిడ్ల దాఖలుకు ఏప్రిల్ 22 ఆఖరు తేదీ కాగా, జూన్ 27 నాటికి ప్రాజెక్టును కేటాయిస్తారు. దీనికి సంబంధించిన టెండర్ డాక్యుమెంట్ల ప్రకారం ఇది ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) ప్రాతిపదికన ఉంటుంది. ప్రైవేట్ పార్టీలు స్టోరేజీని డిజైన్ చేయడం, నిర్మించడం, ఫైనాన్స్ చేయడం, నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. పాదూర్-2 స్టోరేజీని ఆపరేటరు ఏ ఆయిల్ కంపెనీకైనా లీజుకివ్వచ్చు. అందులో చమురుని నిల్వ చేసుకునే కంపెనీలు దాన్ని దేశీ రిఫైనర్లకు విక్రయించుకోవచ్చు. అయితే, అత్యవసర పరిస్థితుల్లో మాత్రం నిల్వలను ముందుగా ఉపయోగించుకునేందుకు భారత ప్రభుత్వానికి హక్కులు ఉంటాయి. ఐఎస్పీఆర్ఎల్ తొలి దశలో విశాఖపట్నంతో పాటు మంగళూరు, పాదూర్‌లో 5.33 మిలియన్ టన్నుల నిల్వ సామర్థ్యంతో వ్యూహాత్మక స్టోరేజీ యూనిట్లను ప్రభుత్వ వ్యయంతో ఏర్పాటు చేసింది.

# ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం.. ఐటీ ఉద్యోగులకు సంకటమేనా?

గత కొద్ది సంవత్సరాలుగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. కోవిడ్ సమయంలో అద్భుతమైన ప్యాకేజీలతో, ఇంటి వద్ద నుంచే పని చేసే అవకాశం తో ఐటీ ఉద్యోగులు పండగ చేసుకున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు కోల్పోయి చాలామంది ఇబ్బంది పడుతుంటే.. వారు ఐదు నుంచి 6 అంకెల జీతాన్ని వెనకేసుకున్నారు. ఎప్పుడైతే కోవిడ్ తర్వాత పరిస్థితులు మారిపోయాయో.. అప్పటినుంచి ఐటీ ఉద్యోగులకు రోజూ గండమే ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో లే ఆఫ్ తెరపైకి వచ్చింది. దీంతో కంపెనీలో ఉద్యోగులను అడ్డగోలుగా తొలగిస్తున్నాయి. ఇప్పటికే మంది ఉద్యోగులను ఇంటికి పంపించాయి. ఇక మనదేశంలో కూడా అలాంటి పరిస్థితే ఉంది. ప్రముఖ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ లే ఆఫ్ నేపథ్యంలో సరికొత్త నిర్ణయం తీసుకుంది. దీంతో ఐటీ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రాజెక్ట్ లలో పాల్గొంటున్న ఉద్యోగుల కోసం ఇన్ పర్సన్ కొల్లాబ్ వీక్స్ విధానాన్ని అమలు చేస్తోంది. విధానం ప్రకారం ప్రాజెక్టులలో పనిచేసే ఉద్యోగులు సంస్థ నిర్ణయించిన వారాల్లో సంబంధిత క్యాంపస్ లకు హాజరు కావలసి ఉంటుంది. స్థూలంగా మన పారిభాషలో చెప్పాలంటే ఉద్యోగులను తిరిగి కార్యాలయాలకు రప్పించేందుకు సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. తాజా వార్తల ప్రకారం ఇన్ఫోసిస్ ఉద్యోగులు నెలలో పది రోజులు కార్యాలయం నుంచి కచ్చితంగా పనిచేయాల్సిన నిబంధన అమలు కానుంది.. ఇప్పటికే మెయిల్స్ ద్వారా సంస్థ ఈ విషయాన్ని ఉద్యోగులకు తెలిపింది.. ఫలితంగా ఇది వెలుగులోకి వచ్చింది. ఈ విధానం కంటే ముందు ఇన్ఫోసిస్ హైబ్రిడ్ వర్క్ పాలసీని తెరపైకి తీసుకువచ్చింది. దీని ప్రకారం ప్రతి ఒక్క ఉద్యోగి నెలలో పది రోజుల్లో చొప్పున క్వార్టర్లో 30 రోజులపాటు ఆఫీసుకు రావాల్సి ఉంటుంది. ఇలా ఉద్యోగులను కార్యాలయానికి రప్పించడం ద్వారా టీం వర్క్ పెరుగుతుందని, ఉత్పాదకత పెంపొందుతుందని ఇన్ఫోసిస్ బాధ్యులు చెబుతున్నారు. ఇక కొల్లాబ్ వీక్స్ లో పాల్గొనే ఉద్యోగుల సంఖ్యపై ఇన్ఫోసిస్ స్పష్టమైన ప్రకటన చేయలేదు.. పది రోజుల వర్క్ ఫ్రం ఆఫీస్ నిబంధన పై ఇప్పటికే మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది




ఉద్యోగులు దీనిని సమర్థిస్తుంటే.. మరి కొంతమంది వ్యతిరేకిస్తున్నారు. క్యాంపస్ హాజరు పెంచడం వల్ల ఆఫీస్ టర్నింగ్ పెరుగుతుందని.. క్రమబద్ధమైన మెరుగుదల సాధ్యమవుతుందని ఇన్ఫోసిస్ బాధ్యులు భావిస్తున్నారు. వ్యాపార వృద్ధి తోపాటు, ఉద్యోగుల మధ్య స్నేహ పూరితమైన వాతావరణం, ఆవిష్కరణల పెంపుదలకు ఈ విధానం సహకరిస్తుందని ఇన్ఫోసిస్ మానవ వనరుల విభాగం అధిపతులు అభిప్రాయపడుతున్నారు.

# బెస్పోక్ గృహోపకరణాల లైనప్‌ను పరిచయం చేసిన శాంసంగ్...!



శాంసంగ్, భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, ఏఐ సాంకేతికతతో నడిచే దాని బెస్పోక్ ఉపకరణాలను ఆవిష్కరించింది. కనెక్ట్ చేయబడిన, పర్యావరణ అనుకూల గృహాల రంగంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈసందర్భంగా శాంసంగ్ సౌత్ వెస్ట్ ఏషియా ప్రెసిడెంట్ అండ్ సీఈఓ జేబీ పార్క్ మాట్లాడుతూ.. తాము బెస్పోక్ ఏఐని ఆవిష్కరిస్తున్నామన్నారు. గృహోపకరణాల్లో తమ సరికొత్త ఆవిష్కరణ, మరింత సుస్థిరమైన పర్యావరణం కోసం ఇంధన సామర్థ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు భారతీయ గృహాల్లో తెలివిగా జీవించడాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఉందన్నారు. తమ బెస్పోక్ ఏఐ-ఆధారిత గృహోపకరణాలతో, వినియోగదారులు వారి ఎంపికలను అనుకూలీకరించగలరన్నారు. పెద్దలు, పిల్లల కోసం సులభమైన నియంత్రణలను పొందగలరన్నారు. వారి గృహోపకరణాల కోసం సజావు నిర్ధారణను పొందగలరన్నారు. ఏఐ పరివర్తన శక్తితో, బెస్పోక్ ఏఐ భారతదేశంలోని డిజిటల్ ఉపకరణాల మార్కెట్లో తమ నాయకత్వాన్ని బలపరుస్తుందని తాము విశ్వసిస్తున్నామన్నారు.

శాంసంగ్ ఇండియా డిజిటల్ అప్లయెన్సెస్ సీనియర్ డైరెక్టర్ సౌరభ్ బైశాఖియా మాట్లాడుతూ%ా% ఏఐ ఇంటిగ్రేషన్‌తో, గృహోపకరణాలు ఇప్పుడు తెలివిగా పని చేయగలవన్నారు. ఇంటి పనుల్లో పెట్టుబడి పెట్టే వినియోగదారుల సమయాన్ని, శక్తిని సమర్థవంతంగా తగ్గించగలవన్నారు. మెరుగైన కనెక్టివిటీ, ఏఐ సామర్థ్యాలను ఉపయోగించడం ద్వారా ఈ ఉపకరణాలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగు పరుస్తాయన్నారు. స్మార్ట్ హోమ్ భావనను విప్లవాత్మకంగా మారుస్తాయన్నార. ఏఐ ఉపకరణాలతో తమ ప్రీమియం పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడం, ప్రీమియం ఉపకరణాల విభాగంలో తమ మార్కెట్ వాటాను విస్తరించడమే తమ లక్ష్యమన్నారు.

# పసిడి, వెండి పరుగులు..! సామాన్యులకు అందనంత ఎత్తుకు..!



పసిడి ధరలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు ధర సరికొత్త గరిష్ఠాలను తాకుతున్నది. ధరల పెరుగుదలతో బంగారం అంటేనే సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బుధవారం బంగారం ధర తులానికి రూ.440 పెరిగింది. ఏప్రిల్ ఫ్యూచర్స్‌లో పసిడి జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.69,487కి చేరుకుతున్నది. క్రితం సెషన్ ముగింపు ధరతో పోలిస్తే పోలిస్తే 0.64 శాతం పెరిగి రూ.69,369 వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో ఎంసీఎక్స్‌లో సిల్వర్ ఫ్యూచర్స్ ఏకాలంలో రెండు సంవత్సరాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. కిలోకు రూ.77,957కు పెరిగింది. డాలర్ ఇండెక్స్ క్షీణించడం, యూఎస్ ఫెడలర్ రిజర్వ్ రేటు తగ్గింపు అంచనాలతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. డాలర్ ఇండెక్స్ ప్రస్తుతం 104 మార్క్‌కు ఎగువన కొనసాగుతున్నది. కామెక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రాయ్ ఔన్స్‌కి 2,308 డాలర్ల వద్ద గరిష్ఠ స్థాయికి చేరింది. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల కారణంగా బంగారం సానుకూలంగా ట్రేడవుతోంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా మాట్లాడుతూ.. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గింపుపై ఆశలున్నాయని.. ఈ క్రమంలోనే ఇటీవల ధరలు పెరుగుతున్నాయన్నారు. కామెక్స్‌లో బంగారం 2,320 నుంచి 2,400 డాలర్లకు చేరుకోవచ్చున్నారు. ఎంసీఎక్స్‌లో 73,555 రేంజ్‌లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. అంతర్జాతీయ మార్కెట్లలోని ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపుతున్నది. బులియన్ మార్కెట్‌లో బుధవారం 22 క్యారెట్ల గోల్డ్‌పై రూ.750 పెరిగి తులానికి రూ.64,100కి పెరిగింది. 24 క్యారెట్ల బంగారంపై రూ.760 పెరిగి తులం రూ.69,870కి చేరింది. అదే సమయంలో వెండి ధర సైతం భారీగానే పెరిగింది కిలోకు ఏకంగా రూ.2వేలు పెరిగింది. దేశంలోని పలు నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.64,250 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.70,020కి పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం రూ.65వేలు ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.70,910కి చేరింది. ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 22 క్యారెట్ల పసిడి రూ.64,100 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.69,870కి పెరిగింది. ఇక హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.64,100 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.69,870కి ఎగిసింది. కేరళ, బెంగళూరు, కోల్‌కతా, విజయవాడ నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక వెండి ధర సైతం బంగారంతో నువ్వానేనా అన్నట్లుగా పోటీపడుతున్నది.

## అనుమానమే ఆదా చేసింది..

# మోసగాళ్లకు అదిరే జర్క్ ఇచ్చిన లాయర్

పోలీసుల కథనం ప్రకారం మోసగాళ్లు ఇటీవల 30 ఏళ్ల న్యాయవాదిని సంప్రదించారు. ఆమె ఇరాన్‌కు పంపడానికి ప్రయత్నించిన ప్యాకేజీలో సింథటిక్ డ్రగ్ ఎల్ఎస్‌డీ ఉందని ఆమెను భయపెట్టి కేసు పెడతామని బెదిరించి డబ్బు కొట్టేదామని ప్లాన్ వేశారు. అయితే ఆ లాయర్ ఎలా తెలివిగా వ్యవహరించి మోసాన్ని బయటపెట్టిందో? ఓ సారి తెలుసుకుందాం. ప్రఖ్యాత లాజిస్టిక్స్ కంపెనీ, లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన వారిగా నటిస్తూ మోసగాళ్లు ముంబైకి చెందిన మహిళా న్యాయవాది నుండి రూ.80 లక్షలను స్వాహా చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఆమె అప్రమత్తంగా ఉండడం వల్ల ఎలాంటి ఆర్థిక నష్టం జరగలేదు. పోలీసుల కథనం ప్రకారం మోసగాళ్లు ఇటీవల 30 ఏళ్ల న్యాయవాదిని సంప్రదించారు. ఆమె ఇరాన్‌కు పంపడానికి ప్రయత్నించిన ప్యాకేజీలో సింథటిక్ డ్రగ్ ఎల్ఎస్‌డీ ఉందని ఆమెను భయపెట్టి కేసు పెడతామని బెదిరించి డబ్బు కొట్టేదామని ప్లాన్ వేశారు. అయితే ఆ లాయర్ ఎలా తెలివిగా



వ్యవహారించి మోసాన్ని బయటపెట్టిందో? ఓ సారి తెలుసుకుందాం. తాము ఒక ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి చెందినవారమని, మీరు పంపిన పార్శిల్‌లో అనుమానిత పదార్థాన్ని వారు కనుగొన్నారని వారు ఆమెకు చెప్పారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైందని, కేసును మూసివేయడానికి ఆమె ఆధార్, పాన్ కార్డ్ వివరాలను కోరారు.





## హత్యా కేసు పరిశోధనలో..

'ఆర్.ఎక్స్ 100' 'మంగళవారం' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది పాయల్ రాజ్‌పుత్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రక్షణ'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో ప్రణదీప్ ఠాకూర్ తెరకెక్కిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. 'క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ కథాంశమిది. పాయల్ రాజ్‌పుత్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుంది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఆమె పాత్ర సాగుతుంది. ఒక హత్యా నేరానికి సంబంధించిన పరిశోధనలో ఎలాంటి మలుపులు చోటుచేసుకున్నాయనేది ఆసక్తిని రేకెత్తిస్తుంది. నటిగా పాయల్ రాజ్‌పుత్‌కు కొత్త ఇమేజ్‌ను తీసుకొచ్చే చిత్రమిది' అని దర్శకుడు తెలిపారు. రోషన్, మానస్, రాజీవ్ కనకాల, వినోద్‌బాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అనిల్ బండారి, సంగీతం: మహతి స్వరసాగర్, నిర్మాతలు: ప్రకాష్ జోసెఫ్, రమేష్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: శరద్‌వాఘ్రే, నిర్మాణం, దర్శకత్వం: ప్రణదీప్ ఠాకూర్.

## ఓటీటీలోకి.. జర హట్కే జర బచ్కే

బాలీవుడ్ నటులు విక్కీ కౌశల్, సారా అలీఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జర హట్కే జర బచ్కే'. ఫ్యామిలీ డ్రామాగా వచ్చిన ఈ సినిమాను లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. జియో స్టూడియోస్‌తో కలిసి మ్యాడాక్ ఫిలింస్ నిర్మించింది. గతేడాది జూన్ 02న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకుంది. కేవలం రూ.40కోట్లతో నిర్మించిన ఈ చిత్రం రూ.115 కోట్లు వసూళ్లను రాబట్టింది. కొత్తగా పెళ్ళైన దంపతులు వైవాహిక జీవితం కోసం కుటుంబం నుంచి విడిపోయేందుకు చేసే ప్రయత్నాలే ఈ సినిమా కథ. అయితే ఈ సినిమా విడుదలై 11 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఓటీటీలోకి రాలేదు. ప్రేక్షకులు ఎప్పుడు ఈ సినిమా చూద్దామన్నా నిరాశే ఎదురయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓటీటీ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో సినిమా ఈ సినిమాను మే 17 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమాను హిందీలోనే కాకుండా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జియో సినిమా ప్రకటించింది.



## డేట్స్ ఖాళీ లేవు!

కన్నడ సోయగం రష్మిక మందన్న తారాపథంలో దూసుకుపోతున్నది. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుసగా భారీ సినిమాలతో బిజీబిజీగా మారింది. మరో ఏడాది పాటు ఈ అమ్మడి డేట్స్ ఖాళీ లేవు అంటున్నారు. ప్రస్తుతం రష్మిక చేతిలో ఆరు సినిమాలున్నాయి. వీటి షూటింగ్స్ మొత్తం పూర్తి కావడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందంటున్నారు. దాంతో ఈ భామ డేట్స్ కావాలంటే మరో ఏడాది పాటు ఆగాల్సిందే. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో పుష్ప2, రెయిన్‌బో, గర్ల్‌ఫ్రెండ్, కుబేర చిత్రాల్లో నటిస్తున్నది. 'పుష్ప2' చిత్రీకరణ తుదిదశకు చేరుకోగా..మిగిలిన మూడు చిత్రాలు షూటింగ్స్ జరుపుకుంటున్నాయి. ఇక బాలీవుడ్‌లో 'యానిమల్' బ్లాక్‌బస్టర్ విజయంతో ఈ సొగసరికి అవకాశాలు వెల్లువెత్తున్నాయి. 'సికిందర్' సినిమాలో సల్మాన్‌ఖాన్‌తో జోడీ కట్టబోతున్నది. విక్కీకౌశల్‌తో 'ఛావా' సినిమాలో నటిస్తున్నది. హిందీలో మరికొన్ని ఆఫర్లొచ్చినా.. డేట్స్ ఖాళీలేని కారణంగా రష్మిక అంగీకరించలేదని అంటున్నారు. మొత్తంగా చూస్తే మరో ఏడాది పాటు రష్మిక మందన్న డేట్స్ దొరకడం కష్టమేనని ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది.

# రాత్రి మిగిలిపోయిన ఆహారం తింటున్నారా...?



కొంతమంది రాత్రి మిగిలిపోయిన ఆహారాలను ఫ్రిడ్జ్‌లో పెట్టి ఉదయాన్నే మళ్లీ వేడిచేసి తింటారు. డబ్బులు ఆదా చేయడానికి, ఆహారపదార్థాలను వేస్ట్ చేయకూడదనే వీరి ఆలోచన బాగానే ఉంది. కానీ ప్రతి ఆహారం ఇలా తినడం వల్ల తర్వాత ఆస్పత్రి బిల్లు చెల్లించలేక అవస్థపడాల్సి ఉంటుంది. ఎందుకంటే కొన్ని మిగిలిపోయిన ఆహారాలు చాలా ప్రమాదకరం. ఇవి బ్యాక్టీరియాతో సంబంధం కలిగి ఉంటాయి. వీటిని సరిగ్గా స్టోర్ చేయకపోతే లేదా సరిగ్గా వేడి చేయకపోతే ఫుడ్ పాయిజనింగ్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒక్కోసారి ఇది ప్రాణాంతకంగా మారుతుంది. బాక్టీరియా వంటశాలలతో పాటు ప్రతిచోటా ఉంటాయి. ఇది తేమ, ఉష్ణోగ్రతతో వేగంగా వృద్ధి చెందుతుంది. 20 నిమిషాల్లో సంఖ్య రెట్టింపు అవుతుంది. అందుకే మిగిలిన ఆహారాన్ని వీలైనంత త్వరగా దాదాపు రెండు గంటలలోపు ఫ్రిజ్ లేదా ఫ్రీజర్‌లో ఉంచడం ముఖ్యం. అలాగే మిగిలి పోయిన ఆహారం గాలి చొరబడని ప్లాస్టిక్ డబ్బాలో పెట్టాలి. దీనివల్ల దానికి గాలి తగలకుండా ఉంటుంది. దీంతో బ్యాక్టీరియా పెరగకుండా ఉంటుంది. మీ ఫ్రిజ్‌ను సున్నా నుంచి ఐదు డిగ్రీల టెంపరేచర్ మధ్య ఉంచండి. ఎందుకంటే ఈ ఉష్ణోగ్రత మిగిలిపోయిన ఆహారంలో బ్యాక్టీరియా పెరగకుండా నిరోధిస్తుంది. ఫ్రిడ్జ్‌లో పెట్టిన మిగిలిపోయిన ఆహారాన్ని రెండు రోజుల్లోపు తినాలి. తర్వాత హానికరమైన బ్యాక్టీరియా పెరగడానికి సమయం లభిస్తుంది. వాస్తవానికి లిస్టెరియా వంటి జెర్మ్స్ రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రతలో కూడా పెరుగుతాయి. రెండు రోజులు దాటితే మరింత పెరిగే అవకాశం ఉంది. మీరు మిగిలిపోయిన ఆహారాన్ని ఒకటి కంటే ఎక్కువసార్లు వేడి చేయకూడదు. ఆహారాన్ని వేడి చేసి చల్లబరిచినప్పుడల్లా హానికరమైన బ్యాక్టీరియా పెరగడానికి అవకాశం ఉంటుంది. మీరు మిగిలిపోయిన ఆహారాన్ని మళ్లీ వేడి చేసినప్పుడు బ్యాక్టీరియాను చంపడం కష్టమవుతుంది.

## మూర్ఛ అనేది ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుందా..!

గ్రామీణ ప్రాంతాల్లో మూర్ఛ వ్యాధి విషయంలో ఇప్పటికీ అవగాహన కొరవడింది. ఈ సమస్యతో బాధపడుతున్నవారు ఎంత ఇబ్బందిపడుతున్నప్పటికీ నాటువైద్యాన్ని ఆశ్రయిస్తారు కానీ మంచి హాస్పిటల్‌కు తీసుకెళ్లరు. మూర్ఛ అనేది మెదడు సంబంధించిన ఒక వ్యాధి. మెదడు పనితీరులో ఆటంకం కారణంగా ఈ సమస్య వస్తుందని వైద్యులు చెబుతున్నారు. చాలా సందర్భాలలో మూర్ఛ సమస్య జన్యుపరమైన కారణాల వల్ల సంభవిస్తుంది. అంటే ఈ వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి సంక్రమిస్తుంది కానీ చాలా మందికి దీని గురించి తెలియదు. కొన్నిసార్లు మూర్ఛ పేషెంట్లను హాస్పిటల్‌కు తీసుకెళ్లినా ట్రీట్‌మెంట్ చివరివరకు కొనసాగించరు. చికిత్స మధ్యలోనే వదిలేస్తారు. దీని కారణంగా వ్యాధి మరింత తీవ్రమవుతుంది. కానీ సమయానికి చికిత్స అందిస్తే 80 నుంచి 90 శాతం మూర్ఛ రోగులలో ఈ వ్యాధి కంట్రోల్ అవుతుంది. ఒక వ్యక్తి ఆకస్మిక మూర్ఛ అనుభవిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి. జన్యుపరమైన కారణాల వల్ల మూర్ఛ వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. దాదాపు 70% మూర్ఛ కేసులు జన్యుపరమైన కారణాలతో సంబంధం కలిగి ఉంటాయి. ఇటీవల ప్రచురించిన పరిశోధన ప్రకారం శరీరంలో ఉన్న 977 జన్యువులు మూర్ఛకు సంబంధించినవి. ఈ జన్యువులను ఫినోటైప్ ఆధారంగా 4 వర్గాలుగా విభజించారు. మూర్ఛ జన్యువులుగా పరిగణించబడే 84 జన్యువులు ఎపిలెప్సీ సిండ్రోమ్‌కు కారణమవుతాయి. తల్లిదండ్రులకు మూర్ఛ సమస్య ఉంటే అది పిల్లలలో కూడా సంభవించే ప్రమాదం ఉంది. ఈ వ్యాధితో బాధపడుతున్న తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మెదడు పనితీరులో ఆటంకం కారణంగా ఈ సమస్య వస్తుందని వైద్యులు చెబుతున్నారు. చాలా సందర్భాలలో మూర్ఛ సమస్య జన్యుపరమైన కారణాల వల్ల సంభవిస్తుంది. అంటే ఈ వ్యాధి ఒక తరం నుంచి మరొక



తరానికి సంక్రమిస్తుంది కానీ చాలా మందికి దీని గురించి తెలియదు. కొన్నిసార్లు మూర్ఛ పేషెంట్లను హాస్పిటల్‌కు తీసుకెళ్లినా ట్రీట్‌మెంట్ చివరివరకు కొనసాగించరు.

## తిన్న వెంటనే కడుపులో నొప్పిగా ఉందా..?



ప్రస్తుతం మనం తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి కారణంగా అనేక అనారోగ్య సమస్యలు మన చుట్టుముడుతున్నాయి. అందువలన ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు పెద్దవారు. అయితే చాలా మందికి అన్నం తిన్న వెంటనే కడుపులో నొప్పి, తిమ్మిరి లాంటి సమస్యలు వస్తుంటాయి. కానీ ఇది మామూలు అన్నట్లే వదిలేస్తారు. కానీ ఇలాంటి లక్షణాలు కనిపిస్తే అస్సలే నెగ్లెట్ చేయకూడదు అంటున్నారు వైద్యులు. వెంటనే వైద్యుడిని సంప్రదించాలంట. తిన్న తర్వాత కడుపు నొప్పి రావడానికి అల్సర్ ఒక కారణం కావచ్చునంట. దీని వలన తిన్న తర్వాత కడుపులో నొప్పి వస్తుంది. అంతే కాకుండా సరైన టైమ్‌కి ఫుడ్ తినకపోవడం వలన కూడా ఈ నొప్పి వస్తుంది. కడుపు సంబంధిత వ్యాధులలో ఇదొక్కటి. దీని వలన పేగులలో ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ రకమైన నొప్పి వస్తే ఎక్కువగా మసాలా ఫుడ్ తినకుండా ఉండాలంట. అంతే కాకుండా ఫుడ్ పాయిజనింగ్ వల్ల కూడా తిన్న తర్వాత కడుపు నొప్పి, తిమ్మిరి లాంటి సమస్యలు వస్తాయి. దీనికి సరైన సమయంలో చికిత్స అందించకపోతే ఇది చాలా తీవ్రంగా మారే అవకాశం ఉంటుదంట. అలాగే పెద్ద పేగులో ఏవైనా సమస్యలు ఉన్నా, తిన్న తర్వాత కడుపు నొప్పి రావడం జరుగుతుందంట. అందువలన ఈ నొప్పి కంటిన్యూగా వస్తుంటే వైద్యుడిని సంప్రదించాలి అంటున్నారు నిపుణులు.

## మట్టికుండలో నీటిని తాగితే......! ఈ సమస్యలన్నీ పరార్..!



ఎండలు పెరగడం వల్ల చాలా మంది నీటిని తాగడానికి ఇష్టపడుతూ ఉంటారు. ముఖ్యంగా నీరు తాగడం వల్ల ఎండాకాలం మన శరీరానికి ఎన్నో లాభాలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా కుండలోని నీరు తాగడం వల్ల మరిన్ని లాభాలు ఉన్నాయని తెలుస్తోంది. మట్టి కుండలలో ఉంచినటువంటి నీటిని తాగడం అనేది మన భారతీయ సాంప్రదాయ పద్ధతులలో ఒకటిగా చెప్పవచ్చు.. ఇది సింధు నాగరికత కాలం నుంచి ఇప్పటికి కూడా కొనసాగుతూనే ఉంది..మట్టి కుండలోని నీరు తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాల గురించి చూద్దాం. మట్టి పాత్రలోని నీటిలో ఎక్కువగా ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ఇందులోని నీరు కూడా సహజంగానే ఫిల్టర్ చేస్తుంది.. ఇందులో పోరిస్ లక్షణాలు కూడా పుష్కలంగా ఉంటాయి.. దీనివల్ల కలుషితమైన మలినాలను కూడా తొలగిస్తుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా కూడా ఉంటారు. కుండలలోని నీరు సహజంగానే చల్లగా ఉంటుంది. ఫ్రిజ్లో నీళ్ళు తాగడం వల్ల ఎక్కువగా సమస్యలు ఎదురవుతాయి. అందుకే కుండలోని నీరు తాగడం మంచిది అంటూ నిపుణులు సైతం ఎన్నోసార్లు తెలియజేస్తూ ఉంటారు. ఫ్రిజ్లో నీరు తాగడం వల్ల శరీరంలో వేడి ఎక్కువవుతుంది. అందుకే కుండలో నీరు తాగడం వల్ల వేడి తగ్గేలా చేస్తుంది. కుండలోని నీరు తాగడం వల్ల.. జీర్ణ సమస్యలు కూడా దూరమవుతాయి.. మట్టి కుండలు వాడడం వల్ల పర్యావరణానికి కూడా ఎలాంటి నష్టం కలగదు.. మట్టికుండలకు ఉండేటువంటి చిన్న చిన్న కణాల ద్వారా గాలి కుండలోపలికి వెళ్లి అక్కడ ఉండి నీరుని చల్లబరుస్తుందట. మెటబాలిజం సమస్యతో ఇబ్బంది పడేవారు ఎక్కువగా బరువు పెరుగుతారు. దీని వల్ల జీర్ణక్రియ కూడా సరిగ్గా జరగదు.. అలాంటివారికి కుండనీరు చాలా మంచిదని చెప్పవచ్చు. కుండలోని నీటిలో ఎక్కువగా ఖనిజాలు ఉండడం వల్ల ఈ నీరుని తాగితే గాయాలు త్వరగా మానిపోతాయి.. కుండలోని నీటిని తాగడం వల్ల గొంతులో ఎలాంటి సమస్యలు ఉన్న తగ్గిపోతాయి.. అందుచేతనే వర్షాకాలంలో చలికాలంలో అయినా సరే కుండలో నీటిని తాగడం మంచిదని నిపుణులు సైతం తెలియజేస్తూ ఉంటారు. మట్టి కుండలోని నీరు తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాల గురించి చూద్దాం. మట్టి పాత్రలోని నీటిలో ఎక్కువగా ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ఇందులోని నీరు కూడా సహజంగానే ఫిల్టర్ చేస్తుంది.. ఇందులో పోరిస్ లక్షణాలు కూడా పుష్కలంగా ఉంటాయి.. దీనివల్ల కలుషితమైన మలినాలను కూడా తొలగిస్తుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా కూడా ఉంటారు.

## నల్లగోధుమలతో ఆరోగ్యం భేష్..!



మన చుట్టూ పెరిగేటువంటి వాటిలో గోధుమలు కూడా ఒకటి..గోధుమపిండితో తినే వంటకాలు ఎక్కువగా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.. మైదా పిండితో పోల్చినప్పుడు గోధుమలు తయారుచేసిన పదార్థాలు తొందరగా జీర్ణం అవుతాయి..అందరికీ గోధుమలు అంటే కచ్చితంగా బ్రౌన్ కలర్ గోధుమలు మాత్రమే తెలుస్తూ ఉంటాయి.. గోధుమలలో నలుపు రంగు గోధుమలు కూడా ఉంటాయి.. సాధారణంగా గోధుమల రేటుతో పోలిస్తే బ్లాక్ గోధుమలు నాలుగు రెట్లు అధికంగా ఉంటుందట. ఈ పంట వల్ల రైతులకు కూడా మంచి లాభం వస్తుందట.. అయితే మరి ఈ బ్లాక్ గోధుమల వల్ల ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం..డయాబెటిస్తో ఇబ్బంది పడేవారు ఈ నల్ల గోధుమలు చాలా అద్భుతంగా పనిచేస్తాయి.. వైట్ రైస్ కు బదులుగా గోధుమ రొట్టెలను తయారు చేసుకొని తినడం వల్ల రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిలు తగ్గిపోతాయి.. నల్ల గోధుమలలో ఐరన్ ఎక్కువగా లభిస్తుంది. ఇది రక్తహీనతతో ఇబ్బంది పడేవారికి నల్ల గోధుమలు దివ్య ఔషధంగా పనిచేస్తాయి. వీటితో తయారు చేసేటువంటివి తరచూ తింటూ ఉండడం వల్ల గుండె సంబంధిత సమస్యలు కూడా దూరమవుతాయి. నల్ల గోధుమలలో ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉంటుంది. దీనివల్ల త్వరగా జీర్ణం కూడా అవుతుందట. ఒత్తిడి డిప్రెషన్ వంటి సమస్యలకు కూడా నల్లటి గోధుమలు చెక్ పెడతాయి.. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ నల్ల గోధుమలు బెస్ట్ ఆప్షన్ ప్రతిరోజు వీటి ద్వారా చేసేటువంటివి తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. ఈ నల్ల గోధుమలు వేల సంవత్సరాల క్రితమే సాగు చేశారు ఇందులో ఎక్కువగా ప్రోటీన్స్ ,విటమిన్స్, ఖనిజాలు, ఐరన్ ,పొటాషియం, కాఫర్ వంటివి పుష్కలంగా లభిస్తాయి.. సాధారణ గోధుమలతో పోలిస్తే ఇందులో ఎక్కువగా పోషకాలు కలిగి ఉంటాయట. నల్ల గోధుమలు క్యాన్సర్ ను కూడా నయం చేయగలిగిన సామర్థ్యం కలిగి ఉంటుంది.. నల్ల గోధుమలతో తయారు చేసేటువంటి వాటిని కనీసం వారంలో రెండు సార్లు తింటే ఎంత ఆరోగ్యంగా ఉండవచ్చట.

## ఎండాకాలంలో చర్మం జిడ్డుగా మారుతోందా...?



ఎండాకాలం వచ్చేసింది. సూర్యుడి వేడికి ఆరోగ్యంతోపాటు చర్మాన్ని కూడా ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలి. వాతావరణానికి అనుగుణంగా చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. చలికాలంలో చర్మం పొడిబారినట్లు అవుతుంది. అదేవిధంగా వేసవిలో మండే ఎండలు, తేమ, వేడి కారణంగా ముఖం జిగటగా మారుతుంది. చెమట, నూనె రెండూ చర్మంపై పేరుకుపోయి జిడ్డుగా కనిపిస్తుంది. దీంతో రోజంతా దుమ్ము, ధూళి ముఖంపై పేరుకుపోతుంది. ఫలితంగా మొటిమలు, బ్లాక్ హెడ్స్ సమస్య ఏర్పడి ముఖం డల్‌గా కనబడుతుంది. ఈ సమస్యను నివారించడానికి అనేక రకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగిస్తుంటారు. కానీ అవి తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం కలిగిస్తాయి. ముఖ్యంగా జిడ్డు చర్మతత్వం కలిగిన వారు వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం, తద్వారా మొటిమలు, బ్లాక్ హెడ్స్, డల్ స్కిన్ వంటి సమస్యలను నివారించవచ్చు. అలాగే వేడి కారణంగా చర్మం జిగటగా అనిపించకుండా, నూనె ఎక్కువగా పేరుకుపోకుండా ఉండేందుకు నిపుణులు సూచిస్తున్న చిట్కాలు ఇవే.. వేసవిలో జిడ్డు చర్మాన్ని సంరక్షించుకునేందుకు ముందుగా ఆహారపు అలవాట్లపై శ్రద్ధ పెట్టాలి. ఆహార అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా సగం సమస్యను నివారించవచ్చని ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని డెర్మటాలజీ విభాగానికి చెందిన డాక్టర్ భావుక్ ధీర్ సూచిస్తున్నారు.

## ఈ వ్యాధులను తరిమికొట్టే సీతాఫలం..!



సీతాఫలాన్ని ఆంగ్లంలో "కస్టర్డ్ యాపిల్" అంటారు . ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న భారత ఉపఖండంలో ప్రసిద్ధి చెందిన పండు. సీతాఫలం మాత్రమే కాదు, దాని ఆకులు కూడా చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. దీని ఆకులను ముఖ్యంగా ఆయుర్వేదంలో చాలా ఉపయోగకరంగా భావిస్తారు. ఎందుకంటే ఇది అనేక ఆరోగ్య సమస్యలను నయం చేస్తుంది. మీరు సీతాఫలం ఆకులను జ్యూస్, డికాక్షన్ లేదా టీ రూపంలో తీసుకోవచ్చు. ఇది శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది. మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. సీతాఫలం ఆకులు మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయో తెలుసుకుందాం.

**సీతాఫలం ఆరోగ్య ప్రయోజనాలు:**

సీతాఫలం ఆకుల్లో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, ఫైబర్, కాల్షియం కూడా ఉన్నాయి. ఇందులో చాలా యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, శరీరాన్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. శరీరంలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందించే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఇందులో ఉన్నాయి.

**డయేరియా సమస్య నుండి ఉపశమనం:**

సీతాఫలం ఆకులను తీసుకోవడం వల్ల అనేక పొట్ట సంబంధిత సమస్యలు నయమవుతాయి. సీతాఫలంలో టానిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది అతిసారాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే ఈ ఆకులో ఉండే పీచు అజీర్ణ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. గ్యాస్ ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

# యూపీలో దుండగుల కాల్పులకు విలేఖరి బలి



ఉత్తరప్రదేశ్ షాగంజ్ ఏరియాలో 43 ఏళ్ల పత్రికా విలేఖరి అశుతోష్ శ్రీవాస్తవను సోమవారం ఉదయం గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు. శబర్‌హాడ్ గ్రామానికి చెందిన అశుతోష్ సోమవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఇమ్రాన్‌గంజ్ మార్కెట్‌కు వెళ్తుండగా జాన్‌పూర్ షాగంజ్ రోడ్డులో ఈ దాడి జరిగిందని షాగంజ్ సర్కిల్ ఆఫీసర్ అజిత్‌సింగ్ చౌహాన్ వెల్లడించారు. తనకు రక్షణ కల్పించాల్సిందిగా అశుతోష్ నెల రోజుల క్రితం పోలీస్‌లను అభ్యర్థిస్తూ లేఖ రాశారని, కానీ పోలీస్ అధికారులు పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ హత్యకు నిరసనగా స్థానికులు రోడ్డును దిగ్బంధం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తామని అధికారులు హామీ ఇచ్చిన తరువాత నిరసన విరమించడమైంది. ఆ ప్రాంతంలో గోవధకు వ్యతిరేకంగా శ్రీవాస్తవ వార్తలు రాయడమే ఈ హత్యకు కారణంగా స్థానిక జర్నలిస్టులు ఆరోపించారు. స్మగ్లర్ల నుంచి అనేక సార్లు అశుతోష్‌కు బెదిరింపులు వచ్చాయని, దీనిపై పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడని చెప్పారు. దుండగులను పట్టుకోడానికి పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని ఎస్పి అజయ్ పాల్ శర్మ చెప్పారు. జాన్‌పూర్ పత్రకార్ సంఘ్ ఈ హత్యను ఖండించింది. వీలైనంత త్వరలో హంతకులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసింది. అశుతోష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరింది. పోలీస్‌ల నిర్లక్షం వల్లనే అశుతోష్ హత్య జరిగిందని బాధ్యులైన పోలీస్‌లపై చట్టపరమైన చర్య తీసుకోవాలని జర్నలిస్ట్‌ల సంఘం డిమాండ్ చేసింది.

# ఈవీఎంల స్టోరేజీ గిడ్డంగిలో 45 నిమిషాలు నిలిచిపోయిన సీసీటీవీలు



ముంబై: మహారాష్ట్రలోని బారామతి లోక్‌సభ నియోజకవర్గంలో ఈవీఎంల భద్రతపై ఆ నియోజకవర్గం ఎన్‌సీపీ(ఎస్‌పీ) అభ్యర్థి సుప్రియా సూలే ఆందోళన వ్యక్తం చేశారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరచిన గిడ్డంగిలో సోమవారం ఉదయం 45 నిమిషాల పాటు సీసీటీవీలను స్విచ్ఛాఫ్ చేశారని ఆమె ఆరోపించారు. బారామతి నియోజకవర్గంలో సుప్రియా సూలేపై ఆమె కజిన్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భార్య సునీతా పవార్ పోటీ చేస్తున్నారు. సుప్రియ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల ప్రతినిధులను, అధికారులను, జిల్లా యంత్రాగాన్ని సంప్రదించినా సంతృప్తికరమైన జవాబు రాలేదని, ఈవీఎంలు ఉంచిన ప్రాంతంలో టెక్నీషియన్లు కూడా అందుబాటులో లేరని ఆమె తెలిపారు.

# హైదరాబాద్‌లో ఓటర్లు దూరం దూరం



ఇక అయిదు గంటల వరకు అందిన సమాచారం ప్రకారం పోలింగ్ శాతం వివిధ జిల్లాలలో పోలింగ్ సరళి చూసినట్లయితే ఎప్పటిలానే హైదరాబాద్, మల్కాజీగిరి , సికింద్రాబాద్ ప్రజలు ఓటింగ్ కు దూరంగానే ఉన్నారు..కనీసం 40శాతం మంది ఓటర్లు కూడా పోలింగ్ కేంద్రాల వైపు చూడలేదు.ఇక మిగిలిన 14లోక్ సభ స్థానాలలో 60 శాతం ఓటింగ్ నమోదు కావడం విశేషం.. సాయంత్రం అయిదు గంటల వరకు ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 69.81 శాతం, నాగర్‌కర్నూల్ పరిధిలో 66.53 శాతం, జహీరాబాద్ పరిధిలో 71.91 శాతం, భువనగిరిలో 72.34, చేవెళ్లలో 53.15 శాతం, హైదరాబాద్‌లో 39.17 శాతం, కరీంనగర్‌లో 67.67 శాతం, ఖమ్మంలో 70.76 శాతం, మహబూబాబాద్‌లో 61.00, మహబూబ్‌నగర్‌లో 68.60 శాతం, మెదక్‌లో 71.33 శాతం, మల్కాజ్‌గిరి పరిధిలో 46.27 శాతం, నల్లగొండలో 70.36 శాతం, నిజామాబాద్‌లో 67.96 శాతం, పెద్దపల్లిలో 63.86 శాతం, సికింద్రాబాద్‌లో 42.48, వరంగల్ పరిధిలో 64.08 శాతం పోలింగ్ నమోదైంది.

# దాడులు, హత్యాయత్నాలతో ఓటమిని జగన్ ఒప్పుకున్నారు: చంద్రబాబు



ఏపీలో పోలింగ్ కొనసాగుతున్న తీరుపై టీడీపీ అధినేత చంద్రబాబు టిట్టర్ ద్వారా స్పందించారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వైసీపీ అడ్డంకుల్ని అధిగమించి మరీ ప్రజలు ఓటింగులో పాల్గొనడం అభినందనీయం అన్నారు. మండుటెండలను లెక్కచేయకుండా ప్రజలు ఓటింగ్ లో పాల్గొంటుండడం హర్షణీయమని వెల్లడించారు. ఇక, ఓటమి భయంతో మాచర్ల, రైల్వేకోడూరు, పుంగనూరులో వైసీపీ పేట్రేగిపోయిందని చంద్రబాబు మండిపడ్డారు. "సిరా చుక్క పడాల్సిన చోట రక్తపు చుక్కలు పడేలా చేశారు. క్యూలైన్‌లో రమ్మన్నందుకు తెనాలిలో అన్నాబత్తుని శివకుమార్ దాడి దుర్మార్గం. దాడులు, దౌర్జన్యాలతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసీపీ వ్యతిరేక పవనాలు స్పష్టంఓటమి ఖాయమని నిర్ధారణ కావడంతో అల్లర్లకు తెగబడుతున్నారు. ఐదేళ్ల దౌర్జన్యకాండను ఎన్నికల వేళ కూడా కొనసాగిస్తున్నారు. దాడులు, హత్యాయత్నాలతో ముందస్తుగానే ఓటమిని ఒప్పుకున్నారు. పుంగనూరు, మాచర్ల, రైల్వేకోడూరు, మైదుకూరు, ఆముదాలవలస, తాడికొండలో కూటమి ఏజెంట్లపై దాడి దుర్మార్గం. తక్కెల్లపాడు పోలింగ్ స్టేషన్లో ఎస్సీ మహిళలపైకి ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్య కారుతో దూసుకు రావడం హేయం. బాధ్యులపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. పోలింగ్ ప్రారంభమైనప్పటికీ జగన్ రెడ్డి పేరుతో ఓటర్లకు ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయి. యర్రగొండపాలెంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారు. నరసరావుపేటలో ఎంపీ అభ్యర్థి కృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి వాహనాలపై దాడి చేశారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ఆయన కుమారుడు ఓటర్లను బెదిరించారు. ఆముదాలవలసలో తమ్మినేని సీతారాం అర్ధాంగి రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. పోలింగ్ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తున్న వారిపై ఎన్నికల కమిషన్‌లు చర్యలు తీసుకోవాలి" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు ఎంత పెద్దఎత్తున ఓటర్లు పోలింగ్ స్టేషన్లలో ఉన్నారో... పోలింగ్ ముగిసే ఈ సమయంలో కూడా అంతే ఉత్సాహంగా ఓట్లు వేస్తున్నారు. ప్రజలు ఓటింగ్ పై ఇంత ఉత్సాహం చూపడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామం. ఆ వర్గం ఈ వర్గం అని లేదు. అన్ని వర్గాలు వచ్చి ఓటేస్తున్నారు. ఆ ప్రాంతం ఈ ప్రాంతం అని లేదు. అన్ని ప్రాంతాల్లో అదే జోరు కనిపిస్తోంది. మాచర్ల, నర్సారావుపేట వంటి చోట్ల ఓటమి భయంతో వైసీపీ హింసకు పాల్పడింది. తాడిపత్రిలో ఏకంగా ఎస్పీ వాహనం పైనే వైసీపీ గూండాలు దాడి చేశారు. అదే విధంగా నర్సారావుపేట లోక్ సభ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు వాహనాలపై దాడికి పాల్పడ్డారు.

## తాడిపత్రిలో రణరంగం... పోలీసులు అదుపులో ఎమ్మెల్యే

తాడిపత్రి టౌన్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తాడిపత్రి రణరంగంగా మారింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్ల వర్షం కురిపించుకున్నారు. రాళ్ల దాడిలో ఇద్దరు పోలీసులకు, యువర్ వర్గాలకు చెందిన ఇరువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే..ఓం శాంతి నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతు వద్ద ఘర్షణ చోటుచేసుకుందని తెలుపడంతో ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్ రెడ్డి పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నారు. అనంతరం టిడిపి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి , జేసీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఒకరి తర్వాత ఒకరు పోలింగ్ బూత్ వద్దకు వెళ్లే తరుణంలో టిడిపి అభ్యర్థి వైసీపీ అభ్యర్థి ఇరువురు ఒకరికొకరు ఎదురుపడటంతో ఇరు వర్గాలు కేకలు వేసుకుంటూ ఒకరిపై ఒకరు రాళ్ల దాడులకు పాల్పడ్డారు.

# అంతా నిశ్శబ్దం... బోసిపోయిన హైదరాబాద్




హైదరాబాద్: నిత్యం కిక్కిరిసి పోయో హైదరాబాద్ ఎన్నికల వాతావరణంతో బోసిపోయింది. నిశ్శబ్ద వాతావరంలో ప్రజాజీవనం సాగింది. నిలిచి పోయిన వాహనాలు, ఆగిపోయిన పరిశ్రమల చక్రాలు,అధికారిక బంద్ పాటించిన వ్యాపారవాణిజ్యాలతో భాగ్యనగరం వన్నెతగ్గింది. దీనికి ప్రధానకారణం ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి హైదరాబాద్ నుంచి సొంత గ్రామాలకు ప్రజలు తరలి వెళ్లడంతో ఈ వాతావరణం ఆవిష్కృతమైంది. రాష్ట్రంలోని హైదరాబాద్ తో పాటు ప్రధాన పట్టణాల్లో రహదారులు బోసిపోయాయి. వాహనాలు హోరు, జోరు కనిపించలేదు. రోడ్లపై వాహనాలు లేకపోవడంతో రహదారులు నిర్మానుష్యంగామారాయి. హైదరాబాద్ లోని ప్రధాన కూడలిల్లో అప్రకటిత కర్ఫ్యూ ప్రకటించినట్లుగా ఉంది. ఉపాధి, ఉద్యోగాలతో హైదరాబాద్‌లో స్థిరపడిన లక్షలాది మంది తోపాటుగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలసకూలీలు తమఓటు హక్కును వినియోగించుకోవడానికి సొంత గ్రామాలకు వెళ్లడంతో హైదరాబాద్ బోసిపోయింది. హైదరాబాద్ నుంచి గత మూడురోజుల్లో 25 లక్షల మంది ఏపీకి వెళ్లినట్లు నిఘా వర్గాలు అంచనావేశాయి. కేవలం 12వ తేదీన ఒక్కరోజులోనే సుమారు 7లక్షల మంది హైదరాబాద్ నుంచి ఏపీ కి వెటళ్తునట్లు తెలుస్తోంది. అలాగే తెలంగాణ జిల్లాల్లోంచి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఓటు హక్కు సొంత ఊర్లలో ఉండటంతో ఊరి బాటపట్టడంతో బస్తీల్లో జనసందడి తగ్గిపోయింది. వరంగల్, ఖమ్మం, కరీంనగర్,మంచిర్యాల,నిర్మల్, సిరిసిల్ల నుంచి అత్యధికంగా ఏపీకి తరలివెళ్లినట్లు సమాచారం. ఏపీలో ఉన్న తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తరలి వెళ్లారు.

**బస్సుల ఏర్పాటు...**

ఏపీలో పోటీలో ఉన్నఅభ్యర్థుల ప్రతినిధులు గత కొద్ది రోజులుగా హైదరాబాద్‌లో పర్యటించి తమవారిని ఏపీకి తరలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పక్కా సమాచారం. అభ్యర్థుల పక్షాన హైదరాబాద్‌లోఉన్న ఆంధ్రకు చెందిన వలస కూలీలను ఓటు హక్కు వినియోగించుకోవడానికి సొంత ఊర్లకు తరలించారు. ప్రధానంగా కూకట్ పల్లి, బాలానగర్, యూసుఫ్ గూడ, సనత్ నగర్,అమీర్ పేట, కుత్బుల్లా పూర్,,నిజాంపేట్, పటాన్ చెరు, దిల్‌సుఖ్ నగర్ తదితర ప్రాంతాల నుంచి భారీగా ఏపీ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తరలి వెళ్లడంలో హైదరాబాద్‌లో జనం లేక బోసి పోయింది. సంక్రాంత్రి, దసరాపండుగల వాతావరణం ఒక్కసారిగా ఓట్ల పండుగ రూపంలో దర్శనమిచ్చింది. 2023 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో కోటి 54 లక్షల వాహనాలున్నాయి. ఇందులో అన్నిరకాల ద్విచక్రవాహనాలు 22 లక్షలు, ఆటోలు4.55లక్షలు ఉన్నాయి. స్కూల్ బస్సులు 28వేల 962 ఉన్నాయి. పోలింగ్ సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో పాటు అంతకు ముందు శని, ఆది వారాలు రావడంతో స్కూలు విద్యార్థులు, ఉద్యోగులు సొంత ఊర్లకు పయనమయ్యారు. అయితే హైదరాబాద్ లో నిత్యం 10 లక్షల వాహనాల రణగొణ ధ్వనులతో కిక్కిరిసి పోయేరహదారుల్లో వాహనాల ప్రయాణం లేక నిశ్శబ్ద వాతావరణ అలుముకుంది. నిత్యం ఎంతో రద్దీగా ఉండే సచివాలయం, అమీర్ పేట, సికింద్రాబాద్, నాంపల్లి ,నిజాం కళాశాల రోడ్డు, అబిడ్స్, కోఠీ బోసి పోయాయి. సెలవులతో పాటుగా ఎన్నికల కోసం షాపులు, సినిమా థియేటర్లు బంద్ ఉండటంతో ప్రజలు కేవలం ఓటుకోసమే బయటకు వచ్చే పరిస్థితి ఉండటంతో ప్రయాణం సులువు అయింది. నిత్యం జోరుగా హోరుగా సాగే బతుకుపోరు తాత్కాలికంగా విశ్రాంతి తీసుకుంది.

# బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయి : కేటీఆర్



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో అద్భుతమైన పోరాటపటిమ ప్రదర్శించిన క్షేత్రస్థాయి భారత రాష్ట్ర సమితి శ్రేణులు అందరికీ, పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఎదురుదెబ్బలు ఎన్ని కొట్టావు అన్నది కాకుండా ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా సవాళ్లు ఎదుర్కొనీ తిరిగి నిలబడి పోరాటం చేశామన్నదే ముఖ్యం అని వెల్లడించారు. కష్టపడిన పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత తిరిగి బలంగా నిలబడి కొట్లాడడం ఆషామాషి వ్యవహారం కాదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన నిబద్ధతతో పార్టీ అధ్యక్షులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఎన్నికల్లో ప్రజామోదం కోసం కొట్లాడిన తీరు అద్భుతం అన్నారు. గత ఐదు నెలలుగా సామాజిక మాధ్యమాల్లో పార్టీ కోసం పని చేసిన, ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్‌కి కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీ సోషల్ మీడియా వారియర్లకు, కార్యకర్తలకు ఇతర పార్టీల మాదిరి ఏలాంటి చెల్లింపులు చేయకుండా పార్టీ మీద తెలంగాణ మీద ప్రేమతో పనిచేశారని కొనియాడారు. కేవలం తెలంగాణ మీద ఉన్న ప్రేమ, కేసీఆర్ పైన ఉన్న అచంచలమైన విశ్వాసంతో తమ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తమ వాణిని బలంగా వినిపించారని, అద్భుతంగా కొట్లాడారన్నారు. తమ పార్టీ శ్రేణులు చేసిన ఈ పోరాటం గొప్ప ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో పాటు తమ వెంట నిలిచిన తెలంగాణ ప్రజలందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలియజేశారు.

# మా కుటుంబం రాయబరేలికి అంకితం:రాహుల్ గాంధీ



ప్రధాని నరేంద్ర మోడీ అదానీ, అంబానీల ప్రయోజనాల కోసం పనిచేస్తారని, కాని తన కుటుంబం రాయబరేలి ప్రజల కోసం ఎల్లప్పుడూ పనిచేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. రాయబరేలి నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం తొలి ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ ఇక్కడి ప్రజలతో తన కుటుంబానికి బలమైన సంబంధాలు ఉన్న కారణంగానే తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నానని తెలిపారు. దేశంలోని 22 నుంచి 25 మంది పారిశ్రామిక వేత్తల కోసం రూ. 16 లక్షల కోట్ల రుణాలను మోడీ ప్రభుత్వం మాఫీ చేసిందని, ఇది 24 ఏళ్ల పాటు ఉపాధి హామీ పథకం కోసం కేటాయించిన నిధులతో సమానమని ఆయన చెప్పారు. రాయబరేలి ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తన నాయనమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ, తల్లి సోనియా గాంధీ పాటుపడ్డారని రాహుల్ తెలిపారు. గాంధీ కుటుంబానికి కంచుకోటగా పరిగణించే రాయబరేలి లోక్‌సభ నియోజకవర్గానికి 2004 నుంచి సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించారు. అంతకుముందు ఈ నియోజకవర్గానికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించారు. దేశంలో రైతులు, నిరుద్యోగ యువజనులు ఎదుర్కొంపటన్న సమస్యలను మీడియా చూపించడం లేదని రాహుల్ తన ప్రసంగంలో ఆరోపించారు. వీటికి బదులుగా బడా పారిశ్రామికవెత్తల కుటుంబాలలో జరిగే వివాహ మహోత్సవాలకు మీడియా ప్రాధాన్యం ఇస్తోందని ఆయన విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేద కుటుంబాల లెక్కలు తీసి ఒక్కో కుటుంబానికి ఏడాది రూ. 1 లక్ష చొప్పున లేదా నెలకు రూ. 8,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాలు వేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. చిన్న రైతుల రుణాలను కూడా ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మాఫీ చేస్తుందని, రైతుల పంటలకు కనీస గిట్టుబాటు ధరను చట్టబద్ధంగా అందచేస్తుందని ఆయన వాగ్దానం చేశారు. రక్షణ దళాలలో అగ్నివీర్ పథకాన్ని రద్దు చేసి పెన్షన్ సౌకర్యంతో సాయుధ దళాలలో యువతకు శాశ్వత ప్రాతిపదికన నియామకాలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, RNI Regd. No. TELTEL/2023/86207, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com